Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 198 పేజీలు (Pages): 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 15 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ





**గుంటూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 16వ తేదీన తుళ్లూరులో పర్యటించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి ఈ కార్యక్రమంలో భాగంగా తుళ్లూరులో ముఖ్యమంత్రి హాజరవుతున్నారు. తుళ్లూరులో ఆర్యవైశ్య ట్రస్టుకు ప్రభుత్వం కేటాయించిన 6.80 ఎకరాల స్థలంలో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి ఆర్యవైశ్య ట్రస్ట్ ఏర్పాటు చేసిన 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ప్రారంభిస్తారు. అచ్చట ఏర్పాటు చేసిన ఫోటో గ్యాలరీని సందర్శిస్తారు. అనంతరం సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ మొత్తం ఏర్పాట్లను పరిశీలించారు.

ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ మరియు ఆర్యవైశ్య ట్రస్ట్ ప్రెసిడెంట్ రూండి రాకేష్ వివరాలను అందిస్తూ పదివేల మంది కార్యక్రమానికి హాజరవుతారన్నారు. 120 రోజుల్లో ప్రస్తుత ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, అదనపు ఎస్పీ ఏ టీవీ రవికుమార్, డిఎస్పి మురళీకృష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, రహదారులు భవనాలు శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాసమూర్తి, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, విద్యుత్ శాఖ పర్యవేక్షకు ఇంజనీర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో వంట గ్యాస్ కొరతపై ప్రజలు ఆందోళన చెందొద్దు

## - మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్












**(రాజధాని వార్తలు):** గ్యాస్ సరఫరా పరిస్థితిని మంత్రుల బృందం (జీవోఎం) నిరంతరం సమీక్ష. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో చర్యలు.

సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి. గల్ఫ్ ప్రాంత పరిస్థితుల ప్రభావంతో సరఫరాలో తాత్కాలిక ఇబ్బందులు. రిఫైనరీల్లో గ్యాస్ ఉత్పత్తి పెంచేందుకు కేంద్రం ఆదేశాలు. వంట గ్యాస్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు. ఆసుపత్రులు, హాస్టళ్లకు గ్యాస్ సరఫరాకు ప్రాధాన్యత. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాస్థాయిలోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు. పైప్డ్ గ్యాస్ వినియోగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. వదంతులు నమ్మవద్దని ప్రజలకు ప్రభుత్వ విజ్ఞప్తి.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026 సిద్ధం!

## - 'అవేర్ ద్వారా 4-5 రోజుల ముందుగానే సదరు ప్రాంతాల్లో వేసవి తీవ్రతపై అప్రమత్తం - జిల్లా అధికారులు, వైద్యులకు శిక్షణ కార్యక్రమాలు - కేసుల నమోదుకు అనుగుణంగా సత్వర చర్యలు - 1 71 కోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధం - చికిత్స అందించేందుకు ఉప ఆరోగ్య కేంద్రాలు, పీహెచ్సీల స్థాయి నుంచి సన్నద్ధత : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి, (రాజధాని వార్తలు):** వేసవి తీవ్రత అంచనాలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలో క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఆధారంగా రూపొందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026'పై ఉన్నతాధికారులతో మంత్రి సత్యకుమార్ చర్చించారు. వేసవి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తశీ చేయడం, వడ దెబ్బకు గురైతే సదరు లక్షణాలను వెన్వెంటనే గుర్తించి సకాలంలో వైద్యులను సంప్రదించేలా అవగాహన కల్పించడం, ఇలాంటి కేసుల్లో చికిత్స ఎలా అందించాలన్న దానిపై వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుండడం, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ నుంచి వస్తున్న సలహాలు, సూచనలు, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, రాష్ట్రంలోని పరిస్థితులపై వంటి అంశాల గురించి వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీర పాండియన్, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధర్ బాబు, food safety department director neelakanta reddy, ఇతర అధికారులతో మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ నేడొక ప్రకటన జారీ చేశారు.

**'అవేర్' ద్వారా 4-5 రోజుల ముందుగానే హెచ్చరికలు**

ఆవేర్ ప్లాటుఫామ్ ద్వారా రానున్న 4 నుంచి 5 రోజుల్లో వేసవి తీవ్రత ఎలా ఉంటుందన్న సమాచారం తెలుసుకునేవిధంగా ఏర్పాట్లు జరిగాయి. వాతావరణం కేంద్రాల ద్వారా అందే సమాచారం ఆధారంగా ఏ ప్రాంతాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉందో గుర్తిస్తారు. ఈ సమాచారం జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులకు అందుబాటులో ఉంటుంది. దీనికి అనుగుణంగా వీరు చర్యలు తీసుకుంటారు. గతంలో (హిస్టారికల్ డేటా ఆధారంగా) ఉష్ణోగ్రతల నమోదు ఆధారంగా కూడా జాగ్రత్తలు తీసుకునేందుకు 'అవేర్' డిజిటల్ ప్లాటుఫారమ్ను కూడా ఉపయోగిస్తున్నారు. సీజనల్ వ్యాధులను రియల్ టైమ్లో పర్యవేక్షించి, వ్యాధులు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకునేందుకు ఆర్టీజీఎస్లోని 'అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైయిజరీ ఫర్ రిసిలియెంటు ఎకో సిస్టమ్) సేవలను ఇప్పటికే వైద్య, ఆరోగ్య శాఖ వినియోగించుకుంటోంది. గత పదేళ్ల కాలంలో రాష్ట్రంలోని ఏయే జిల్లాల్లో, మండలాల్లో వేసవి తీవ్రత ఎక్కువగా ఉందో మ్యాపింగ్ ద్వారా తెలుసుకునేలా ఏర్పాటు చేశారు. ఐహెచ్ఐపీ పోర్టల్ ద్వారా రోజూవారీ డేటా సేకరణ నిర్వహిస్తూ రియలుటైం మానిటరింగ్ చేస్తున్నారు.

**శిక్షణ కార్యక్రమాలతో సన్నద్ధం!**

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సర్వైలెన్స్ ఆఫీసర్స్, ఎపిడిమియాలజిస్టులు, ఎన్.సి.డి. ప్రోగ్రాం ఆఫీసర్లకు సమ్మర్ యాక్షన్ ప్లాన్-2026 గురించి వర్చువల్ విధానంలో వివరించారు. వీరి ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే వైద్యులు, పారా మెడికల్ సిబ్బందికి తిరిగి శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అలాగే కేంద్ర, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అధికారులు జాతీయ స్థాయిలో భాగంగా జిల్లాల్లో ఉండే వైద్య, ఆరోగ్య శాఖ అధికారులతో వర్చువల్‌గా శిక్షణ ఇచ్చారు హీటు స్ట్రోక్ (వడ దెబ్బ) కేసులు ఎలా గుర్తించాలి? పోర్టలు (ఎన్పీసీసీహెచ్ఎచ్-ఐహెచ్ఐపీ)లో ఎలా నమోదు చేయాలి, ఇతర అంశాల గురించి వివరించారు దీనికి అనుగుణంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు కూడా జిల్లా అధికారులకు వివరించారు.

**కేసుల నమోదు వివరాలు!**

రాష్ట్రంలో 2023లో 833, 2024లో 4,444, 2025లో 5,154 చొప్పున కేసుల నమోదు జరిగింది రిపోర్టింగ్ పెరిగేకొద్దీ కేసులు పెరుగుతున్నాయి. 2025లో అత్యధికంగా ఏలూరు జిల్లాలో 1,284, కృష్ణా-1,214, విశాఖ-1,089, కడప-325, పల్నాడు జిల్లాలో 268 చొప్పున వడదెబ్బ కేసుల నమోదయ్యాయి. వేసవి తీవ్రత రాయలసీమ, సముద్రతీర ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. 2025లో కోనసీమలో అత్యధికంగా 47.7 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత నమోదైంది.

# ఎల్పిజి సిలిండర్ల లభ్యత, పంపిణీని నిశితంగా పర్యవేక్షించాలి

**అమరావతి, (రాజధాని వార్తలు):** మధ్య ప్రాచ్యంలో కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితి కారణంగా LNG రవాణాలో అంతరాయాల దృష్ట్యా, భారత ప్రభుత్వం, పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రిత్వ శాఖ, నిత్యావసర వస్తువుల చట్టం, 1955 నిబంధనల ప్రకారం దేశంలో సహజ వాయువు సరఫరా మరియు పంపిణీని నియంత్రించడానికి, ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (LPG) ఉత్పత్తి, సరఫరాకు ప్రాధాన్యత ఇచ్చేందుకు ఈనెల 9వ తేదీన ఆదేశాలు జారీ చేసిందని ఆ ఆదేశాలను తెలియజేస్తూ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమీషనర్ సౌరబ్ గౌర్ జిల్లా కలెక్టర్లు లేఖ వ్రాశారు. నిత్యావసర రంగాలకు సహజ వాయువు మరియు LPG యొక్క సమానమైన పంపిణీ మరియు నిరంతర లభ్యతను నిర్ధారించడానికి, భారత ప్రభుత్వం సహజ వాయువు (సరఫరా నియంత్రణ) ఆర్డర్, 2026ను జారీ చేసిందని తెలిపారు. ఆ ప్రకారం ఈ క్రింది రంగాలకు గ్యాస్ సరఫరాలో ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. అనగా ప్రాధాన్యత రంగం-శ్రీ: దేశీయ PNG సరఫరా, రవాణా కోసం CNG, LPG ఉత్పత్తి మరియు అవసరమైన పైప్‌లైన్ కార్యాచరణ అవసరాలు (కార్యాచరణ లభ్యతకు లోబడి గత ఆరు నెలల సగటు వినియోగంలో 100%). ప్రాధాన్యత రంగం-II: ఎరువుల కర్మాగారాలు (గత ఆరు నెలల సగటు వినియోగంలో 70%). ప్రాధాన్యత రంగం-III: టీ పరిశ్రమలు, తయారీ మరియు జాతీయ గ్యాస్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయబడిన ఇతర పారిశ్రామిక వినియోగదారులు (80% సరఫరా). ప్రాధాన్యత రంగం-IV: సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (CGD) నెట్‌వర్క్‌ల ద్వారా సరఫరా చేయబడిన పారిశ్రామిక మరియు వాణిజ్య వినియోగదారులు (80% సరఫరా).

భారత ప్రభుత్వం అన్ని చమురు శుద్ధి కంపెనీలను LPG ఉత్పత్తిని గరిష్టీకరించాలని మరియు ప్రొపేన్ మరియు బ్యూటేన్ వంటి C3 మరియు C4 స్ట్రీమ్‌లను ప్రత్యేకంగా LPG ఉత్పత్తికి వినియోగించాలని మరియు దేశీయ LPG వినియోగదారులకు పంపిణీ కోసం IOCL, BPCL మరియు HPCL వంటి ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలకు సరఫరా చేయాలని కూడా ఆదేశించిందని కలెక్టర్లకు స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వ ఆదేశాల దృష్ట్యా**

జిల్లాల్లో ఎల్పిజి సిలిండర్ల లభ్యత మరియు పంపిణీని నిశితంగా పర్యవేక్షించాలని పౌరసరఫరాల శాఖ కమీషనర్ సౌరవ్ గౌర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గృహాలు, ఆసుపత్రులు, హాస్టళ్లు, విద్యా సంస్థలు మరియు ఇతర ముఖ్యమైన ప్రభుత్వ సేవలు వంటి ప్రాధాన్యత మరియు అత్యవసర రంగాలకు సరఫరాకు అంతరాయం కలగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ఏదైనా సరఫరా పరిమితులను తక్షణమే పరిష్కరించడానికి ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు మరియు జిల్లా స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. దేశీయ వినియోగదారుల కోసం ఉద్దేశించిన ఎల్పిజిని మళ్లింపు, నిల్వ చేయడం లేదా దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలో రెవెన్యూ, పౌరసరఫరాలు, పోలీస్ శాఖల సిబ్బందితో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. పంపిణీని పర్యవేక్షించడానికి ప్రతి నిల్వ పాయింట్‌కు ఒక అధికారి (డిప్యూటీ కలెక్టర్ స్థాయి), ప్రతి ఎల్పిజి ఏజెన్సీకి ఒక అధికారి (ఎఎస్ఓ / తహసీల్దార్ / డిటి / సిఎస్‌డిటి / ఆర్ఐ స్థాయి)తో కూడిన ప్రత్యేక అధికారుల బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. త్వరిత ప్రతిస్పందన బృందాలను (క్యూఆర్‌టి) ఏర్పాటు చేయాలని ఏదైనా ఆకస్మిక పరిస్థితులకు ప్రతిస్పందించడానికి డివిజన్‌కు కనీసం ఒకటి ఉండాలని తెలియజేశారు. అన్ని ఎల్పిజి నిల్వ మరియు పంపిణీ పాయింట్ల స్టాక్ స్థితిని ప్రతి ఆరు గంటలకు ఒకసారి నిశిత పరిశీలన చేయాలని స్పష్టం చేశారు.ఎక్కడైనా వంటి గ్యాస్ దేశీయ నుండి వాణిజ్య సంస్థలకు మళ్లింపు జరిగిన సందర్భంలో వెంటనే 6ఎ కేసులు బుక్ చేయాలని ఆదేశించారు. వంటగ్యాస్ సరఫరాకు సంబంధించి ఎప్పటి కప్పుడు తాజా సమాచారాన్ని స్థానిక ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు పత్రికా ప్రకటనలు జారీ చేయాలని సూచించారు. అదే విధంగా రైతు బజార్లు, స్థానిక మార్కెట్లలో ఇతర వస్తువుల ధరలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి కోఆర్డినేటర్ మరియు ఎల్పిజిలోని (3) ఒఎంసిల అధిపతులు జిల్లాల్లోని అధికారులకు అవసరమైన సూచనలను జారీ చేయాలని, మరియు భారత ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా మరియు ఎల్పిజి సిలిండర్ల సజావుగా సరఫరాను నిర్వహించాలని కోరారు. సరఫరా అంతరాయం లేదా అసాధారణ కొరతకు సంబంధించిన ఏవైనా సమస్యలను తగిన చర్యల కోసం స్థానిక ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు (ఒఎంసిలు) అలాగే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌కు తక్షణమే నివేదించాలని కమీషనర్ సౌరవ్ గౌర్ స్పష్టం చేశారు.

# సంయుక్త కలెక్టర్‌ను సత్కరించిన మురళీమోహన్ రాజు





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్టు మరియు అఖిల భారత అవయవ, శరీర దాతల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెల్లూరు లోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌నందు సావిత్రిబాయి పూలే వర్ధంతి, మహిళా దినోత్సవం సందర్భంగా అఖిల భారత అవయవ, శరీర దాతల సంఘం ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ కోఆర్డినేటర్, రచయిత కె.మురళీమోహన్ రాజు, విశ్రాంత ఉపకార్మిక కమీషనర్ డాక్టర్ రాచపాలెం రఘు ఆత్మీయంగా సంయుక్త కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లును ఆత్మీయంగా కలవడం జరిగింది.

ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుకు ఆత్మీయ జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు.

# ఘనంగా సరస్వతి పూజ, వార్షికోత్సవం






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ మండలం పొట్టే పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం సరస్వతి పూజ మరియు వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇ.వినయ్ కుమార్ నిర్వహణలో ఉపాధ్యాయ బృందం సహకారంతో సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు అనంతరం జరిగిన వార్షికోత్సవంలో విద్యార్థులు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు ఆరో తరగతి విద్యార్థిని ప్రదర్శించిన భరతనాట్యం అందరిని ఆకట్టుకుంది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినయ్ కుమార్ మాట్లాడుతూ సోమవారం నుండి జరుగు పదవ తరగతి పరీక్షల లో పాఠశాల విద్యార్థులు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు తద్వారా గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు రూ.110.97 కోట్లు జమ

## - నిరంతరం కష్టపడే వ్యక్తి గిరిధర్ రెడ్డి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకాల ద్వారా నెల్లూరు జిల్లాలో 1,95,866 మంది రైతుల ఖాతాల్లో రూ.110.97 కోట్లు ప్రభుత్వం జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శుక్రవారం నెల్లూరు రూరల్ మండలం పొట్టెపాలెం గ్రామంలో నిర్వహించిన పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ నిధుల విడుదల కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పీఎం కిసాన్ 22వ విడత కింద 1,63,125 మంది రైతులకు రూ.32.63 కోట్లు, అలాగే అన్నదాత సుఖీభవ మూడో విడత కింద 1,95,866 మంది రైతులకు రూ.78.35 కోట్లు విడుదల అవుతున్నట్లు చెప్పారు. ఈ రెండు పథకాల ద్వారా మొత్తం రూ.110.97 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నట్లు వివరించారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకం రైతులకు ఆర్థిక భరోసాను కల్పిస్తోందన్నారు. రైతులకు అవసరమైన సమయంలో నిధులు అందించడం ఎంతో ముఖ్యమని, ప్రస్తుతం పంట కోతల సమయంలో ఈ డబ్బులు రైతులకు ఉపయోగపడతాయని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ఈ ఏడాది రైతులు ఎంత ధాన్యం అందించినా ప్రభుత్వం మొత్తం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని, ఈ మేరకు గౌరవ ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాల్లో సుమారు 113 టీఎంసీల నీరు సమృద్ధిగా నిల్వ ఉన్నట్లు చెప్పారు. రాబోయే కాలంలో వర్షాలు తక్కువగా వచ్చినా కూడా రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందుగానే నీటిని నిల్వ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం సోమశిల, కండలేరు జలాశయాలు, సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల మరమ్మతులు చేపట్టడంతో రైతాంగానికి మేలు జరుగుతుందని వివరించారు. జిల్లాలో సుమారు 2,500 ఎకరాల్లో మైక్రో ఇరిగేషన్ ద్వారా పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తూ రైతులకు ప్రయోజనం కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఐదు సెంట్ల పొలంలో ఫామ్ పాండ్ ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందని, ఉద్యానవన పంటల సాగుకు మొక్కలను కూడా నరేగా ద్వారా అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. నిరంతరం కష్టపడే వ్యక్తి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అని ప్రశంసించారు. ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ...వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారని అన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ రంగంపై ప్రత్యేక అధ్యయనం కోసం ఒక ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. నెల్లూరు జిల్లాలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా "ఛాంపియన్ ఫార్మర్" కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని, ప్రతి విషయంలోనూ రైతులకు మేలు కలిగేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అనంతరం పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకాల మెగా చెక్కులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

## - ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20 వేల పెట్టుబడి భరోసా - పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధుల విడుదలతో రైతుల ముఖాల్లో సంతోషం : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధుల విడుదల సందర్భంగా జిల్లా రైతుల తరఫున ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, సీఎం చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో రైతులకు లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20 వేలు ఆర్థిక సహాయం చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అన్నారు. రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో 2675 కోట్లు జమ చేసి రైతు పక్షపాత ప్రభుత్వమని తెలియజేశారున్నారు. నెల్లూరు జిల్లా పరిధిలో 1 లక్ష 95 వేల మందికి 111 కోట్లు వారు బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా జమ కావడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలకు అవసరమైన పెట్టుబడులను సమకూర్చుకునే అవకాశం కలిగిందని ఎంపీ పేర్కొన్నారు. రైతుల జీవితాల్లో సంతోషం, స్థిరత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మూడవ విడత నిధుల విడుదలతో రైతులకు మరింత ఆర్థిక భరోసా లభిస్తుందని, రైతాంగం అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పిఎం-అభీమ్ యోజన కింద రూ.1118 కోట్లు మంజూరు

## - లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద కలిగిన లబ్ధి తెలియజేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం లోక్‌సభలో వివరాలు ఆరా తీశారు. ఆంధ్రప్రదేశ్ అంతటా, ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో ఉన్న గ్రామీణ ఆరోగ్య, వెల్నెస్ కేంద్రాల వివరాలు, ప్రజారోగ్య యూనిట్ల జాబితా, ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ ఆసుపత్రులు, క్రిటికల్ కేర్ హాస్పిటల్ బ్లాక్‌ల జాబితా వివరాలు కోరారు. ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ పోర్టల్ వ్యవస్థ విస్తరణకు సంబంధించి రాష్ట్రంలోని అన్ని వైద్య సంస్థలు దీని పరిధిలోకి వస్తాయా ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర ఆరోగ్యం కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ సమాధానం ఇచ్చారు. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పిఎం-అభీమ్) అనేది కేంద్ర ప్రాయోజిత పథకం (సిఎస్ఎస్) అని, 2021-22 నుండి 2025-26 వరకు రూ. 64,180 కోట్లు కేటాయింపులు అయ్యాయన్నారు. ఆరోగ్య సేవల పంపిణీ, మరియు ఆరోగ్య పరిశోధనతో సహా ప్రజారోగ్య చర్యలను బలోపేతం చేయడానికి ఈ పథకం కొత్త తరం సంస్కరణలను అందిస్తుందన్నారు. PM-ABHIM యొక్క CSS భాగం కింద, రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదన ప్రకారం, 696 భవనాలు లేని సబ్ హెల్త్ సెంటర్-ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు), 45 అర్బన్ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు /ఆరోగ్య మరియు వెల్నెస్ సెంటర్లు, 26 ఇంటిగ్రేటెడ్ పబ్లిక్ హెల్త్ లాబొరేటరీలు మరియు 24 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు నిర్మాణం/పునరుద్ధరణ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఐదు సంవత్సరాల కాలానికి (2021-22 నుండి 2025-26 వరకు) రూ. 1118.80 కోట్ల మొత్తానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం ఆరోగ్య నిధుల కింద, ఆంధ్రప్రదేశ్ అంతటా మొత్తం 436 బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్లు ప్రతిపాదించగా, వీటిలో 22 నెల్లూరు జిల్లాకు మంజూరు అయ్యాయన్నారు. రాష్ట్రంలోని అన్ని వైద్య సంస్థలు ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ పరిధిలోకి వస్తాయని, ఇందులో 19 బోధనా ఆసుపత్రులు, 11 జిల్లా ఆసుపత్రులు, 54 ఏరియా ఆసుపత్రులు, 171 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 1162 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 558 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 14,999 గ్రామీణ మరియు పట్టణ ఆరోగ్య మరియు వెల్నెస్ కేంద్రాలు మరియు 1,778 ప్రైవేట్ సంస్థలు ఉన్నాయని వివరించారు.

# సమస్యలు గుర్తించి అధికారులకు వినతి పత్రం అందించిన బాబు జగ్గజ్జీవనరావు బాలల పార్లమెంట్ సభ్యులు



**తాడేపల్లి, (రాజధాని వార్తలు):** గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామంలో ఉన్న బాబు జగ్గజ్జీవనరావు బాలల పార్లమెంట్ సభ్యుల నెల వారి సమావేశం శుక్రవారం జరిగినది. ఈ సమావేశంలో సభ్యులు గ్రామంలో ఉన్న పిల్లలు ఎదుర్కొంటున్న ముఖ్యమైన 3 సమస్యలను గుర్తించారు. ఆ సమస్యల గురించి డి సౌందర్య మహిళా పోలీస్‌కి వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా గ్రామంలో వీధి కుక్కలు ఎక్కువగా ఉన్నాయని, మురుగు కాలువలు సరిగ్గా పూడిక తీయటం లేదని తీసిన చెత్త అక్కడక్కడ కుప్పలుగా పోసి అలానే వదిలేస్తున్నారని దానివల్ల దుర్వాసన వస్తుంది కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని అలానే పిల్లలు సాయంత్రం పూట ఆడుకునే పబ్లిక్ పార్క్‌లో మద్యం సేవిస్తున్నారని, త్రాగిన తరువాత సీసాలు అక్కడే పగలు కోరుతున్నారని దీనివల్ల పిల్లలు ఆ పార్కులో ఆడుకోవటం చాలా కష్టంగా ఉంది అని దీనిపై తగిన నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామంలో దోమలు విపరీతంగా ఉన్నందున కనీసం వారానికి ఒకసారి ఫాగింగ్ చేయాలని, మురుగు కాలువల పూడికను తొలగించి బ్లీచింగ్ చల్లించాలని వినతి పత్రం ద్వారా అభ్యర్థించారు. పిల్లలకు ఇలాంటి మంచి విషయాలు నేర్పించి సమాజం పట్ల బాధ్యత, గౌరవ భావాలు కలిగేలా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వారిలో ధైర్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడం గొప్ప విషయమని గ్రామ ప్రజలు గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ సేవలను అభినందించారు. ఈ విషయాన్ని సానిటరీ ఇన్‌స్పెక్టర్‌కి, స్థానిక పోలీస్ స్టేషన్‌కి పంచాయతీ కార్యదర్శికి కూడా తెలియజేస్తామని. తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది అత్తోట పోతురాజు, డి.సౌందర్య మహిళా పోలీస్, బాబు జగ్గజ్జీవనరావు బాలల పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల ఆరోగ్యమే.. రేపటి ఆరోగ్యకరమైన సమాజానికి పునాది




**సూళ్లూరుపేట, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట సామా జిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హెచ్‌పివి వ్యాక్సినేషన్' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల, విజయశ్రీ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే అరికట్టడానికి ఈ వ్యాక్సిన్ ఎంతో కీలకం. ఒక వైద్యురాలిగా, ఒక తల్లిగా నియోజకవర్గంలోని తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి...14-15 ఏళ్ల వయసున్న మీ ఆడపిల్లలకు తప్పనిసరిగా ఈ హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించండి. క్యాన్సర్ మహమ్మారి నుండి వారి భవిష్యత్తును కాపాడండి. మన కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ఇలాంటి కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని

# రైతన్నలకు ఉగాది కానుకగా పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ

**- ఇందుకూరుపేట దేవీస్ పేటలో విన్నూత్నంగా పంట పొలాలలో పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ కార్యక్రమ నిర్వహణ - ఎమ్మెల్యే ప్రశాంతమ్మకు వరి కంకులు, టెంకాయ మాలలతో ఘన సన్మానం - కోవూరు నియోజకవర్గ రైతుల ఖాతాల్లోకి రూ.9.3 కోట్లు 3 వ విడత పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ నిధులు - కోవూరు నియోజకవర్గంలో 16 వేల 938 రైతులకు 3 విడతలుగా మొత్తం 31 కోట్ల 32 లక్షల రూపాయలు లబ్ధి - ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ యాక్ట్ రద్దు చేశాం - ప్రభుత్వ రాజముద్ర ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాలు అందించింది కూటమి ప్రభుత్వం - 41 ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, క్వింటాకు.2 వేల 389 చొప్పున మద్దతు ధర కల్పిస్తున్నాం : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రైతు సంక్షేమమే రాష్ట సంక్షేమమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. పిఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ 3వ విడత నిధుల విడుదల సందర్భంగా ఇందుకూరు పేట మండలం దేవీస్ పేట మండలంలో ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్న ఆమెకు స్థానిక రైతులు ఘన స్వాగతం పలికారు. వరి కంకులు, టెంకాయ మాలలతో ఘన సన్మానం చేసి తమ అభిమానం చాటుకున్నారు. పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ పథకం నిధుల విడుదల సందర్భంగా రైతులతో కలిసి ప్రధాని నరేంద్ర నరేంద్ర మోడీ నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుల ప్రసంగాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ మహిళా రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ వారు పండించిన వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించి సాగులో కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట వ్యాప్తంగా 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో 2 వేల 675 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సీఎం చంద్రబాబులకు ధన్యవాదాలు తెలియచేసారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 16 వేల 938 మంది రైతులకు 9 కోట్ల 30 కోట్ల పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. గత రెండేళ్ల కూటమి పాలనలో 3 విడతలుగా మొత్తం 31 కోట్ల 32 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందని ఆమె వెల్లడించారు. కోవూరు నియోజకవర్గంలో రైతుల కోసం 41 ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి క్వింటాకు రూ. 2,389 మద్దతు ధర కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

నెల్లూరు కోనసీమగా పేరుగాంచిన ఇందుకూరుపేట మండలంలో 800 ఎకరాల్లో అరటి, 1400 ఎకరాల్లో కొబ్బరి సాగు అవుతోందని.. అరటికి హెక్టారుకు 42 వేలు కొబ్బరికి 53 వేల సబ్సిడీ అందిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఆకు కూరలు, కూరగాయల సాగుకు హెక్టారుకు 24 వేలు, కోకో సాగుకు 30 వేల రాయితీతో పాటు, ఆయిల్ పామ్ రైతులకు ఉచిత మొక్కలు అందచేయడంతో నాలుగేళ్ల పాటు ఏటా 10 వేల 500 పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు ఆమె వివరించారు. వ్యవసాయ యంత్రీకరణలో భాగంగా 50 శాతం సబ్సిడీతో స్ప్రేయర్లు, పవర్ టిల్లర్లు అందిస్తూనే.. మినీ ట్రాక్టర్ల కొనుగోలుపై సామాన్య రైతులకు 1 లక్షా 96 లక్షలు, ఎస్సీ మహిళా రైతులకు ఏకంగా 2 లక్షల 40 వేలభారీ సబ్సిడీని ప్రభుత్వం అందజే స్తోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక ల్యాండ్ యాక్ట్ రద్దు చేసి ప్రభుత్వ




రాజముద్రతో రైతులకు పాస్ పుస్తకాల అనడిచేసిన విషయాన్ని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత రబీ సీజన్‌లో ధాన్య సేకరణ సందర్భంగా 48 గంటలలో రైతుల ఖాతాలలో డబ్బులు జమ అయిన విషయాన్ని గుర్తు చేస్తూ నేడు సైతం అధికారులు, మిల్లర్లు అదే స్ఫూర్తితో పని చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు సంతోషంగా వున్నారని రైతు బాగుంటుంటేనే రాష్టం సుభిక్షంగా వుంటుందన్న ఏకైక లక్ష్యంగా సీఎం, చంద్రబాబు నాయుడు జనరంజక పాలన అందిస్తున్నారని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా రైతులకు భూసార పరీక్ష పత్రాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యవసాయ అధికకారిని అనిత, కోవూరు, బుచ్చి కోవూరు కొడవలూరు మండలాల వ్యవసాయ అధికారులు శ్రీహరి, విజయలక్ష్మి, రజని, హార్టికల్చర్ అధికారి ప్రసన్న కుమారిలతో పాటు పెద్ద సంఖ్యలో రైతులు తెలుగుదేశం మరియు కూటమి పార్టీల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ టిడిపి కార్యకర్తను పరామర్శించిన డాక్టర్ అర్జున్ రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం, (రాజధాని వార్తలు):** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న తెలుగుదేశం పార్టీ కార్య కర్త సయ్యద్ మతీన్‌ను కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయులు యువనేత డాక్టర్ అర్జున్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు.

డాక్టర్ అర్జున్ రెడ్డి మతీన్ నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మతీన్ త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ప్రమాదం కారణంగా ఇబ్బందుల్లో ఉన్న మతీన్ కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో డాక్టర్ అర్జున్ రెడ్డి తన వంతు సహాయంగా మతీన్ కుటుంబ సభ్యులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కష్టసమయంలో తమ ఇంటికి వచ్చి పరామర్శించడమే కాకుండా ఆర్థిక సహాయం చేసిన డాక్టర్ అర్జున్ రెడ్డికి మతీన్ మరియు ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా మల్లమాంబ జయంతి వేడుకలు






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** స్థానిక కలెక్టర్ ప్రాంగణంలో జరిగినటువంటి మల్లమాంబ జయంతి ఉత్సవంలో రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు పెరుమాళ్ళ పద్మజ యాదవ్ మాట్లాడుతూ మల్లమాంబ ఒక గొప్ప కవయిత్రి రామాయణం రచించినటువంటి గొప్ప మహిళ అంటే మహిళను నెల్లూరు వాసి కావడంతో మల్ల మాంబకు నెల్లూరులో ఒక విగ్రహాన్ని ప్రతిష్టించాలని అవసరమైతే పై సమస్యను ఎంపీ నిధుల నుంచి ఆర్ కృష్ణయ్య నుండి బీద మస్తాన్ రావు నుండి నిధులను తెస్తానని పై కార్యక్రమంలో తెలియపరిచినారు పై కార్యక్రమంలో జిల్లా అన్ని కులాలకు సంబంధించినటువంటి అధ్యక్షులు కార్యదర్శిలు పాల్గొన్నారు.

వడ్డెర గుంజు సుధాకర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఇందిరమ్మ రామ తులసి బీసీ రాష్ట్ర కార్యదర్శి లలితారాం. డిఆర్ఓ బీసీ సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ రాష్ట్ర నాయకులు చంచల్ బాబా యాదవ మొదలుకొని వారు పై కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేసినారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం

**- ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20 వేల పెట్టుబడి భరోసా - పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధుల విడుదలతో రైతుల ముఖాల్లో సంతోషం : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో రైతుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ మూడవ విడత నిధుల విడుదల సందర్భంగా జిల్లా రైతుల తరపున ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓ ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు, సీఎం చంద్రబాబు నాయుడు గారి సారథ్యంలో రైతులకు లబ్ధి చేకూరుతోందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు 20 వేలు ఆర్థిక సహాయం చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యం అన్నారు. రాష్ట్రంలోని 46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లో 2675 కోట్లు జమ చేసి రైతు పక్షపాత ప్రభుత్వమని తెలియజేశారున్నారు. నెల్లూరు జిల్లా పరిధిలో 1 లక్ష 95 వేల మందికి 111 కోట్లు వారు బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా జమ కావడం వల్ల వ్యవసాయ కార్యకలాపాలకు అవసరమైన పెట్టుబడులను సమకూర్చుకునే అవకాశం కలిగిందని ఎంపీ పేర్కొన్నారు. రైతుల జీవితాల్లో సంతోషం, స్థిరత్వం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. మూడవ విడత నిధుల విడుదలతో రైతులకు మరింత ఆర్థిక భరోసా లభిస్తుందని, రైతాంగం అభివృద్ధి



చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.

# పవన్ కళ్యాణ్ తల కాదు, తల వెంట్రుక కూడా తాకలేరు

**- సనాతన ధర్మం జోలికి వస్తే చూస్తూ ఊరుకోము : జనసేన నేత కాకు మురళి రెడ్డి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** అన్ని మతాలను గౌరవించే వ్యక్తి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని, అలాంటి వ్యక్తి జోలికి వస్తే నడిరోడ్డుపైన ప్రజలే దేహశుద్ధి చేసే రోజులు వస్తాయని జనసేన నేత కాకు మురళి రెడ్డి అన్నారు. ఈ మేరకు క్రైస్తవ పాస్టర్ చేసిన అనుచిత విద్వేషకర వ్యాఖ్యల నేపథ్యంలో నెల్లూరు జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు కాకు మురళి రెడ్డి, గునుకుల కిషోర్, నూనె మల్లిఖర్జున్ మాట్లాడుతూ సనాతన ధర్మం పై జరిగే దాడిని పవన్ కళ్యాణ్ ప్రశ్నించినందుకు ప్రతిపక్ష పార్టీ నేతలు రకరకాల జిమ్మిక్కులు చేస్తున్నారన్నారు. అంబటి రాంబాబు ద్వారా కాపులని, బీసీ పార్టీ రామచంద్ర యాదవ్ ద్వారా బీసీలను రెచ్చగొట్టాలని చూసారని, అవి కుదరకపోవడంతో ఇప్పుడు మత రాజకీయాల కోసం క్రైస్తవ పాస్టర్‌ని తెర మీదకి తీసుకు వచ్చారని మండిపడ్డారు. డానీయల్ కెనడి అనే పాస్టర్.. నరుకుతాం అని మాట్లాడడం వెనుక వైసీపీ కుట్ర ఉందని ఆరోపించారు. కులాలను కలిపే ఆలోచనా విధానం, మతాల ప్రస్తావన లేని రాజకీయంలాంటి సిద్ధాంతాలను పాటించే పార్టీ జనసేన పార్టీ అని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, పని చేస్తున్న పవన్ కళ్యాణ్ జోలికి, సర్వమతాలను గౌరవించే సనాతన ధర్మం జోలికి వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్, ఏటూరి రవికుమార్, ఆఫీస్ ఇంచార్జి జమీర్, మహేష్ శర్మ, హరి కృష్ణ, విజయ్ వీరమహిళలు వాణి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కత్తిదించు ట్రంప్.. ఎత్తు శాంతి పతాక!

ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్‌లు నిర్హేతుకంగా ప్రారంభించిన యుద్ధం బాధిత దేశాన్ని ధ్వంసం చేస్తోంది. పశ్చిమాసియా అంతటా అల్లకల్లోలం సృష్టిస్తోంది. ఆ యుద్ధ ప్రభావాలు ఇరాన్‌కు, పశ్చిమాసియాకు మాత్రమే పరిమితం కావడం లేదు. దాని పర్యవసానాలు సమస్త దేశాలనూ సమస్యల సుడిలోకి నెట్టివేస్తున్నాయి. ఫిబ్రవరి 28న ప్రారంభమైన అమెరికా-ఇజ్రాయెల్ 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్‌లో అపార ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించింది. అయితే ఆ దేశం ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు, శత్రువుకు లొంగలేదు. యుద్ధ విషమ పరీక్షలో ఇరాన్ ఓడిపోలేదు. అయతొల్లా ఖమేనీతో సహా దేశ అగ్ర నాయకులు అందరూ యుద్ధం మొదటి రోజునే హతమయ్యారు. కొంత పెనుగులాటతోనే ఇరాన్ కొత్త అధినేతను ఎన్నుకున్నది.. సైనిక శ్రేణులకు కొత్త నాయకులను నియమించింది. కొత్త అధినేతను, సైనికాధికారులనూ తుదముట్టిస్తామని అమెరికా-ఇజ్రాయెల్ ప్రకటించాయి. టెహ్రాన్, సనాందాజ్, ఇస్ఫహాన్ తదితర ప్రధాన నగరాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇంతవరకు దాదాపు 1300 మంది ఇరానియన్లు హతమయ్యారు, పదివేల మంది గాయపడ్డారు. అమెరికన్ క్షిపణి ఒకటి ఒక పాఠశాలను భస్మీపటలం చేసింది. ఈ భయానక ఘటనలో 168 మంది బాలలు, 14 మంది ఉపాధ్యాయులు మాడి మసైపోయారు. ఆ చిన్నారులు చేసిన నేరమేమిటి? వారి గురువులు పాల్పడిన పాపమేమిటి? ఇరాన్‌లో సంభవించిన విధ్వంసాన్ని రేఖామాత్రంగా పేర్కొంటాను: క్షిపణి ప్రయోగ వేదికలు, సైనిక దళాల స్థావరాలు, నౌకాదళ ఆస్తులు, వాయుతల రక్షణ కేంద్రాలు, ఉత్పత్తి సదుపాయాలు; గృహాలు, పాఠశాలలు, ఆస్పత్రులు; చమురు నిల్వ కేంద్రాలు (ఇవి ఇంకా భగభగ మండుతూనే ఉన్నాయి); నీటి సరఫరా కేంద్రాలు మొదలైన ప్రాథమిక పౌర సదుపాయాలు; ముప్పులో పడిన ప్రజారోగ్యం; కనీవినీ ఎరుగనిరీతిలో పర్యావరణ విధ్వంసం. ఇరాన్‌లో పాలనా వ్యవస్థ స్వభావాన్ని పక్కన పెట్టి ఇరానియన్ల యోగక్షేమాలపై మన దృష్టిని కేంద్రీకరిద్దాం. ఇంత భయంకర విధ్వంసానికి లోను చేసేందుకు వారు చేసిందేమిటి? ఇజ్రాయెల్ ప్రోత్సాహంతో యుద్ధానికి దిగిన అమెరికా.. ఇరాన్‌పై చేసిన ఆరోపణల్లో నిజమెంత? ఇరాన్ పెద్ద ఎత్తున శుద్ధిచేసిన యురేనియంను నిల్వచేసుకుందని, అణ్వస్త్రాల అభివృద్ధిని దాదాపుగా పూర్తి చేసిందని అమెరికా ఆక్రోశించింది. ఖతార్ మధ్యవర్తిత్వంలో ఇరాన్‌తో చర్చలకు అమెరికా పూనుకున్నది. అయినా యుద్ధం ప్రారంభమయ్యే సూచనలను పసిగట్టిన ఒమన్ విదేశాంగ మంత్రి వాషింగ్టన్‌కు వాయువేగాన వెళ్లి 'శుద్ధి చేసిన యురేనియంను నిల్వ చేసుకోకుండా ఉండేందుకు' ఇరాన్ అంగీకరించిందని, అలాగే ఎట్టి పరిస్థితులలోనూ 'అణ్వస్త్రాల తయారీకి పూనుకోబోమని' కూడా ఇరాన్ హామీ ఇచ్చిందని సవివరంగా నివేదించారు. అయినా ఒమన్ మాటను ట్రంప్ ఖాతరు చేయలేదు. ఇరాన్ హామీలను తోసిపుచ్చారు.. ఖతార్ మధ్యవర్తిత్వంలో జరుగుతున్న చర్చలను నిలిపివేసి, ఇరాన్‌పై యుద్ధదాడులకు ఆదేశించారు. ఇజ్రాయెల్ విస్తరణవాదానికి ఇరాన్ ఒక పెద్ద అవరోధం కావచ్చు కానీ, అమెరికాకు ఇరాన్ ఏ విధంగానూ ముప్పు కాదు. 2025 జూన్‌లో ఇరాన్‌కు వ్యతిరేకంగా 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరిట అమెరికా న్యాయ విరుద్ధమైన దాడులు నిర్వహించింది. ఆ దాడుల అనంతరం 'ఇరాన్‌లో యురేనియం శుద్ధి సదుపాయాలను పూర్తిగా నిర్మూలించినట్టు' అమెరికా ప్రకటించింది. మరి మిడ్‌నైట్ హ్యామర్‌లో ఆ విధంగా నష్టపోయిన తరువాత కూడా ఇరాన్ ఎలా అణ్వస్త్రాలను అభివృద్ధి చేసుకున్నది? అవి ఎక్కడ ఉన్నాయి? వాటి విషయమై ఐక్యరాజ్యసమితికి ఒక నివేదిక సమర్పించాలని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థకు అమెరికా విజ్ఞప్తి చేసిందా? అలా విజ్ఞప్తి చేయడం అమెరికా నైతిక బాధ్యత కాదా? అయినా.. ఏ దేశం అణ్వస్త్రాలను కలిగి ఉండాలి, ఏ దేశం ఆ మారణాయుధాలను కలిగి ఉండకూడదని నిర్ణయించే, నిర్దేశించే అధికారం అమెరికాకు ఎక్కడుంది? భారత్, పాకిస్థాన్, ఉత్తర కొరియాలలో కూడా జోక్యం చేసుకుని ఆయా దేశాల అణ్వస్త్రాల తయారీ సామర్థ్యాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు కూడా అమెరికా నిర్ణయం తీసుకుంటుందా? పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు శత్రువులు ఉన్నారు. పాలస్తీనియన్ల భూ భాగాలలో 1948లో ఇజ్రాయెల్‌ను ఏర్పాటు చేసినప్పుడే ఆ శత్రుత్వం ప్రజ్వరిల్లింది. అయినప్పటికీ కాలక్రమంలో ఇస్లామిక్ దేశాలతో సహా సమస్త ప్రపంచమూ ఇజ్రాయెల్ ఉనికిని గుర్తించింది. పాలస్తీనా విభజన ప్రణాళిక (1947)కు వ్యతిరేకంగా భారత్ ఓటు వేసినప్పటికీ 1950 సెప్టెంబర్‌లో ఇజ్రాయెల్‌ను అధికారికంగా గుర్తించింది. 1992లో ఆ దేశంతో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలను నెలకొల్పుకున్నది. వాణిజ్యం, సైనిక సహకారం, గూఢచర్య సమాచారం పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడం తదితర విషయాలలో ఉభయ దేశాల మధ్య సంబంధాలు సుస్థిరంగా వర్ధిల్లుతున్నాయి. పశ్చిమాసియా వివాదాలు, సంఘర్షణల్లో భారత్ ఇప్పటివరకు సంయమన వైఖరితో వ్యవహరిస్తూ వస్తోంది. అయితే ఇటీవల భారత్ ఇజ్రాయెల్ పక్షపాతిగా వ్యవహరిస్తోంది. ఈ ఏడాది మార్చి 12న ఇరాన్‌ను మాత్రమే ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రతిపాదించిన తీర్మానానికి భారత్ మద్దతునిచ్చింది. షియా దేశాల కూటమికి, ప్రభవిస్తోన్న సున్నీ దేశాల కూటమికి వ్యతిరేకంగా భారత్, గ్రీస్, సైప్రస్, అరబ్, ఆఫ్రికన్, మధ్యధర సముద్ర తీరస్థ దేశాలు ఒక కూటమిగా ఏర్పడాలని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి ప్రతిపాదించినప్పుడు దానిపై భారత్ మాటమాత్రంగానైనా నిరసన తెలుపలేదు! ఇరాన్‌పై యుద్ధానికి పోవడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యాలు ఏమిటి? తొలుత 'ఇరాన్‌ను అణ్వస్త్ర రహితం చేయడం' అని ప్రకటించారు.

# సీ.ఆర్.సి. ఆధ్వర్యంలో 15న వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ డే సెలబ్రేషన్స్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఏపీ ప్రభుత్వం, కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15న వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ డే సెలబ్రేషన్స్‌ను విశాఖలో ఘనంగా నిర్వహించనున్నట్లు కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ వికాస్ పాండే తెలిపారు. శుక్రవారం విశాఖ దశపల్ల హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ ప్రతి ఏడాది ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 15వ తేదీన ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఏడు గంటల వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల కోసం తాము నిరంతరం పోరాటం చేస్తున్నామని చెప్పారు. చట్టపరంగా వినియోగదారులకు రక్షణ కల్పించేందుకు తాము ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వినియోగదారుల హక్కులకు సంబంధించి షార్ట్ ఫిలిమ్స్, రీల్స్ పోటీలు నిర్వహించిట్లు చెప్పారు. ఎటు వంటి ఎంట్రీ ఫీజు లేకుండా ఈ పోటీలు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో మేకర్స్ పాల్గొన్నట్లు చెప్పారు. విజేతలకు ఆరోజు అతిథుల చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ సినీ నటులు సుమన్, విశాఖ జాయింట్ కలెక్టర్, విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు తమకు అందిన ఫిర్యాదుల నాకు కేసులు ఫైల్ చేసి వినియోగదారులు తరఫునుంచి పోరాటం చేయడం జరిగిందన్నారు. ఇందులో చాలా కేసులలో విజయం సాధించడం జరిగిందని చెప్పారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్‌కు గ్రీవియన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను తమకు అప్పగించడం జరుగుతుందని ఆ కేసులను తాము ప్రతిష్టాత్మకంగా తీసుకొని కన్స్యూమర్ కోర్టులో కేసులు ఫైల్ చేసి బాధితులకు అండగా నిలిచేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. అయితే ఈ నెల 15న నిర్వహించే కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చని చెప్పారు. పాల్గొనదలచిన వారు 9963633653, o91 81214 65689 అన్న ఫోన్ నంబర్లను సంప్రదించి తమ పేర్లను ముందస్తుగా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీ.ఆర్.సి.నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పివిజి, నేషనల్ సెక్రటరీ దొడ్డి చంద్రశేఖర్, నేషనల్ స్టాండింగ్ కౌన్సిల్ సుకన్య ప్రియ, నేషనల్ స్పోర్ట్స్ పర్సన్ అవినాష్ బెంజమిన్, విశాఖ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ శరత్ చంద్ర, రోటరీ క్లబ్ ట్రస్టు చైర్మన్, ఎ.సి.ఎన్. ఇన్ఫోటెక్ చైర్మన్ కమల్ బెయిద్ పాల్గొన్నారు.

# 30, 37వ వార్డుల డిజిటలైజేషన్ వేగవంతం చేయండి

### - వార్డు నేతలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దక్షిణ నియోజక వర్గం 30, 37వ వార్డులో డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ సూచించారు. ఆసీలమెట్ట పార్టీ కార్యాలయంలో 30 వ వార్డు అబ్జర్వర్ మరియు స్టేట్ యూత్ సెక్రటరీ కనకల ఈశ్వర్, అధ్యక్షుడు దశమంతల మాణిక్యాలరావు ఆధ్వర్యంలో అలాగే 37 వార్డు ఇంచార్జి మరియు జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు ఆధ్వర్యంలో సీనియర్ నేతలతో శుక్రవారం వాసుపల్లి సమావేశం అయ్యారు. పార్టీ బలోపేతంలో భాగంగా అధిష్టానం ఆదేశాల మేరకు క్యాడర్ రిజిస్ట్రేషన్, అనుబంధ సంఘాల కమిటీ డిజిటలైజేషన్ను క్రమ పద్ధతిలో పూర్తి చేయాలన్నారు. పలు సూచనలు సలహాలు వార్డు శ్రేణులకు అందజేశారు. 37వ వార్డులో డిజిటలైజేషన్ ప్రక్రియ చురుకుగా జరుగుతున్నాయని రామరాజును అభినందించారు. 30వ వార్డు మాత్రం డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని నేతలకు ఆదేశించారు. క్యాడర్లో గుర్తింపు పొందిన కార్యకర్తలకు నేరుగా అధిష్టానం పార్టీ బాధ్యతలు అందజేస్తూ సముచిత స్థానం కల్పిస్తారని ఈ సందర్భంగా వాసుపల్లి తెలిపారు. గత తప్పిదాలు పునరావృతం కాకుండా ప్రతి కార్యకర్తను ప్రోత్సహించేందుకు మన అధినేత జగన్మోహన్ రెడ్డి నూతన ఆలోచన విధానంతో ముందుకు వెళుతున్నారన్నారు. పార్టీ బలోపేతం, వైసీపీ శ్రేణులకు సముచిత



స్థానం రెండు కళ్ళుగా భావిస్తూ ఆన్లైన్ విధానంలో నమోదు ప్రక్రియను డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 30 వార్డు ముందంజలో ఉండే విధంగా త్వరగా డిజిటలైజేషన్ పూర్తి చేయాలని వాసుపల్లి ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి చోడిపిల్లి శివ, సౌత్ వైయస్సార్. టీ.ఎఫ్ ప్రెసిడెంట్ దైవ కుమారి సారిక, వంశీ, ఆనంద్, జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు సనపల రవీంద్ర భరత్, 30 వార్డు వైసిపి సీనియర్ నాయకులు స్టేట్ ఆర్.టి.ఐ సెక్రటరీ దశమంతుల చిన్ని, సౌత్ జిల్లా ప్రెసిడెంట్ వద్దాది దిలీప్, సౌత్ ప్రెసిడెంట్స్ ఆకుల శ్యామ్, తాడి రవి తేజ, లీల కృష్ణ, వార్డ్ నాయకులు వేణు, రమేష్ తేజ పాల్గొన్నారు.

# బంగారు పిచ్చుకల పరిరక్షణకు కృషి చేయాలి

### - పిచ్చుకలు గూడు పెట్టె గడ్డిని కాపాడుకోవాలి - పశుపక్ష్యాదులు కోసం నీరు అందుబాటులో ఉంచాలి - కలుపు తీత రసాయనాలు నిషేధించాలి -గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** బంగారు పిచ్చుకల పరిరక్షణకు కృషి చేయాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్‌జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం సబ్బవరం మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యా సంస్థలో ప్రిన్సిపాల్ సి హెచ్ కేశవరావు అధ్యక్షతన నిర్వహించిన పిచ్చుకల పరిరక్షణ కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు బంగారు పిచ్చుకలను చూడటానికి పొలాల్లోకి వెళ్లి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బంగారు పిచ్చుకలు పంటలను ఆశించిన క్రిమి, కీటకాలను ఆహారంగా తీసుకుని పంటలకు, తద్వారా మానవాళికి ఉపకరిస్తాయి అన్నారు. అలాగే పిచ్చుకలు గూడు పెట్టె గడ్డిని కాపాడుకోవాలి అని వివరించారు. రసాయన క్రిమి సంహారక మందులు, రసాయన కలుపు తీత మందులు బంగారు పిచ్చుకలకు మరణానికి కారణం అయ్యాయి అని పేర్కొన్నారు. అందకే ముందుగా రసాయన కలుపు తీత మందులు నిషేధించాలి అని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పశుపక్ష్యాదులు కోసం నీరు అందుబాటులో ఉంచాలన్నారు. సమస్త జీవరాశినీ కాపాడుకోవాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సి హెచ్ కేశవరావు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ పర్యావరణ హితంగా జీవించాలి అని కోరారు. తమ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ, మొక్కలు పెంచడం కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ ఇచ్చిన పర్యావరణ దినోత్సవాల కాలమానిని ఆధారంగా పర్యావరణ దినోత్సవాలు నిర్వహించుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ పి రాంబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# సైబర్ నేరాల కట్టడికి వీడియో ప్రచార చిత్రాల ఆవిష్కరణ

### - ప్రజల అవగాహన కోసం 24 రకాల సైబర్, ఆర్థిక నేరాలపై 24 షార్ట్ ఫిలింలు
### - విశాఖ పోలీసులు రూపొందించిన షార్ట్ ఫిలింలను ఆవిష్కరించిన ముఖ్యమంత్రి




**అమరావతి, (రాజధాని వార్తలు):** సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టులు సహా ఇతర ఆర్థిక నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా విశాఖ పోలీసులు రూపొందించిన వీడియో ప్రచార చిత్రాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించారు. గురువారం జరిగిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో ఈ వీడియోలను వీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రాత బాగ్చీని అభినందించారు. మొత్తంగా 24 రకాల సైబర్ నేరాల మోడస్ ఆపరేండీపై 24 రకాల షార్ట్ ఫిలింలను విశాఖ పోలీసులు రూపొందించారు. దేశ వ్యాప్తంగా సైబర్, ఆర్థిక నేరాలు, డిజిటల్ మోసాల బారిన పడి రూ. 30,211 కోట్లను ప్రజలు నష్టపోయారని ముఖ్యమంత్రికి బాగ్చీ వివరించారు. ఇక రాష్ట్రంలో 2021లో రూ. 34 కోట్లు, 2022లో రూ. 117.50 కోట్లు, 2023లో రూ. 378 కోట్లు సైబర్ ఫ్రాడ్ వల్ల ప్రజలు నష్టపోయారని తెలిపారు. 2024లో రాష్ట్ర వ్యాప్తంగా సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలకు సంబంధించి 66,507 ఫిర్యాదులు అందితే రూ. 974.12 కోట్ల మేర నష్టం వాటిల్లిందని వెల్లడిం చారు. 2025లో 64,048 ఫిర్యాదులు రాగా రూ. 828 కోట్లను సైబర్, ఆర్థిక, డిజిటల్ ఫ్లాడ్ వల్ల ప్రజలు నష్టపోయారని బాగ్చీ చెప్పారు. ఇక విశాఖ విషయానికి వచ్చేసరికి 2019 నుంచి ఇప్పటి వరకు మొత్తంగా రూ. 304 కోట్ల మేర నష్టం వాటిల్లిందని చెప్పారు. ఇలాంటి మోసాల బారిన పడకుండా ప్రజలకు అవగా హన కల్పించే నిమిత్తం ఈ షార్ట్ ఫిలింలను రూపొందించినట్టు విశాఖ సీపీ బాగ్చీ సీఎంకు వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించేలా చక్కటి షార్ట్ ఫిలింలు రూపొందించినందుకు విశాఖ సీపీ ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనిత, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సీఎస్ సాయి ప్రసాద్ సహా ఇతర పోలీస్ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పదవులు ఉన్నా లేకున్నా పార్టీలు వేరైనా ఇకపై కూడా కలిసుందాం

### - ప్రజల పక్షాన ఉంటూ గ్రామాల అభివృద్ధికి పాటుపడదాం : ఎంపీపీ శేషగిరిరావు



**అల్లవరం, (రాజధాని వార్తలు):** పదవులు ఉన్న లేకున్నా పార్టీలు వేరైనా ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒకరికొకరు సహకరించుకుంటూ కలిసున్నట్లు గాని ఇకపై కూడా అందరం కలిసి ప్రజల పక్షాన నిలబడి గ్రామాల అభివృద్ధికి పాటు పడదామని ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు అన్నారు. అల్లవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఇళ్ల శేషారావు అధ్యక్షతన శుక్రవారం సర్వసర సమావేశం నిర్వహించారు. మండల పరిధిలోని గ్రామ సర్పంచ్ సభ్యుల పదవీకాలం ఏప్రిల్ 2వ తేదీతో ముగియటంతో సర్పంచులకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాలు ఆఖరి సమావేశం కావడంతో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు వారి అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగాలకు గురయ్యారు. ఏ పార్టీ వారైనప్పటికీ ఒకరికొకరు సహకరించుకుంటూ విభేదాలు లేకుండా ఐదు సంవత్సరాలు కాలం కలసి ముందుకు సాగామని ఇకపై కూడా ఇలాగే ఉండాలని మళ్లీ మనమందరం ఎప్పుడు కలుస్తామొ అంటూ ఎంపీపీ శేషగిరిరావు సర్పంచ్ సభ్యులతో అన్నారు. గ్రామాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి అండగా నిలిచిన ఎంపీపీకి సర్పంచ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులలో నీటిని పూర్తి స్థాయిలో నిలవ చేసుకొని త్రాగునీటి సమస్యలు తలెత్తుకున్న ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఎంపీపీ శేషగిరిరావు ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ ఫేస్ 2లో 12 ఓవర్ హెడ్ ట్యాంకులు మంజూరు కాగా 8 ట్యాంకులు పూర్తయ్యాయని 4 నిర్మాణ దశలో ఉన్నాయని 90% పైప్ లైన్ పనులు పూర్తయ్యాయని ఆర్డబ్ల్యూఎస్ జేఈ స్వామి తెలిపారు. తహసిల్దార్ వివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ రేషన్ కార్డులలో సవరణకు అవకాశం ఉందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకంలో 4.675 మంది రైతులకు రూ. 1 కోటి 87 లక్షలు, ప్రధానమంత్రి కిసాన్ పథకం క్రింద 4,376 మంది రైతులకు రూ. 87 లక్షలు రైతుల ఖాతాలో జమైనట్లు ఏ ఏ ఓ శుభగణేష్ తెలిపారు. ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభం కానున్న 10 వ తరగతి పరీక్షలు 590 మంది విద్యార్థులు వ్రాయనున్నారని ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంఈఓ ఏడుకొండలు తెలిపారు. కోడూరుపాడు సెంటర్ నుండి దాడికోన వరకు రూ.3 కోట్ల తో ఆర్ అండ్ బి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని ఇంజనీరింగ్ అసిస్టెంట్ ముఖేష్ తెలిపారు. మండలంలో రూ.6 కోట్ల 16 లక్షలతో 31 పనులు నిర్మాణంలో ఉన్నాయని ఇన్చార్జి మండల ఇంజనీరింగ్ అధికారి సంతోష్ తెలిపారు.

# 'జైలర్ 2' విజయ్ సేతుపతి ఎందుకు చేశాడంటే..!



సూపర్‌స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా -జైలర్ 2-. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకుడు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై స్టార్ ప్రొడ్యూసర్ కళానిధి మారన్ అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. రిటైర్డ్ జైలర్ టైగర్ ముత్తువేళ్ పాండ్యన్ నేపథ్యంలో సాగే పవర్ ఫుల్ స్టోరీగా 2023లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ అనిపించుకున్న జైలర్ మూవీకి సీక్వెల్‌గా దీన్ని తెరకెక్కిస్తున్నారు. కేరళతో పాటు పలు కీలక ప్రదేశాల్లో ఈ మూవీకి సంబంధించిన ప్రధాన ఘట్టాలని చిత్రీకరించారు. మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ కీలక అతిథి పాత్రల్లో నటిస్తుండగా రమ్యకృష్ణ, మిర్నా, యోగి బాబు, అన్న రాజన్, జతిన్ సర్న ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీలోని అత్యంత కీలకమైన క్యారెక్టర్‌లో విలక్షణ దర్శకుడు, నటుడు ఎస్.జె. సూర్య కనిపించనున్నారు. వీరిలో పాటు స్పెషల్ గెస్ట్ క్యారెక్టర్లలో బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్, మిథున్ చక్రవర్తి, విలక్షణ హీరో విజయ్ సేతుపతి నటిస్తున్నారు. నందమూరి బాలకృష్ణ కూడా ఓ కీలక అతిథి పాత్రలో మెరుస్తారని ప్రచారం జరుగుతోంది. కేరళలోని అతిరపిల్లి జలపాతం వద్ద చిత్రీకరించిన హైఓల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని ఇన్ సైడ్ టాక్. ఫస్ట్ పార్ట్ సంచలన విజయాన్ని సొంతం చేసుకుని రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టిన నేపథ్యంలో ఈ సీక్వెల్‌పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. కీలక అతిథి పాత్రల్లో షారుక్‌ఖాన్, మిథున్ చక్రవర్తి, విజయ్ సేతుపతి కూడా నటిస్తుండటంతో ఆ అంచనాలు మరింత హైరి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమాపై విజయ్ సేతుపతి చేసిన కామెంట్స్ మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ సినిమాలో నేను పోషించిన క్యారెక్టర్‌కు సంబంధించిన షూటింగ్ ఒక రోజులో పూర్తియింది. అయితే ఇంత చిన్న క్యారెక్టర్‌ని చేయడానికి కారణం నా స్వార్థం. నా స్వార్థం వల్లే ఈ సినిమాలో నటించాను. ఎందుకంటే నేను రజనీ సార్‌తో కలిసి నటించాలనుకున్నా కాబట్టి. ఆ ఒక్క కారణం కోసమే ఇందులో కనిపించాను. రజనీ సర్ వయసు 70 ప్లస్. అయినప్పటికీ ఆయనకు ఆరేళ్ల వయసున్న అభిమానులు కూడా ఉన్నారు.


ఉన్ మావనుమ్ పేరనుమ్ ఆటం పోడా వేచనవన్..ఈ అద్భుతమైన సాహిత్యం ఆయనకు కరెక్ట్‌గా సరిపోతుంది. ఆయన వర్క్ తరతరాలుగా చెప్పుకుంటారు. నేను ఆరాధించే సూపర్ స్టార్ నన్ను ఇప్పటికీ ఆశ్చర్యపరుస్తాడు. నేను ఆయనతో దగ్గరగా పనిచేసినప్పుడు ఆయన కృషి, బాధ్యతాయుతమైన భావనని చూడగలిగాను అంటూ రజనీపై ప్రశంసల వర్షం కురిపించాడు. దీనికి సంబంధించిన పోస్ట్ ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. భారీ అంచనాలు నెలకొన్న జైలర్ 2ని జూన్‌లో భారీ స్థాయిలో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# బాలీవుడ్ లో బిజీగా ఉన్న సాయి పల్లవి.. మరో క్రేజీ ప్రాజెక్టులో ఛాన్స్!




సౌత్ ఇండియా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి సిని పరిశ్రమలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ ఇప్పుడు బాలీవుడ్‌ను ఏలేందుకు సిద్ధమవుతోంది. అసలు తన తొలి హిందీ సినిమా విడుదల కాకముందే అక్కడ వరుస ఆఫర్లతో వార్తల్లో నిలుస్తోంది. అమీర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్‌తో 'ఏక్ దిన్', రణబీర్ కపూర్‌తో ప్రతిష్టాత్మక 'రామాయణం' వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ, ఇప్పుడు మరో ఐకానిక్ రోల్ కోసం చర్చల్లో ఉంది. బాలీవుడ్ అగ్ర దర్శకుల కళ్ళు ఇప్పుడు ఈ టాలెంటెడ్ బ్యూటీపైనే ఉన్నాయి. ఆ వివరాలు ఇలా వున్నాయి..సాయి పల్లవి కేవలం కమర్షియల్ సినిమాలే కాకుండా, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకోవడంలో దిట్ట అని మనకు తెలిసిందే. తాజాగా ఆమెకు సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిల్మ్ నగర్లో చక్కర్లు కొడుతోంది. దిగ్గజ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్. సుబ్బులక్ష్మి గారి బయోపిక్‌లో సాయి పల్లవి నటించబోతున్నట్లు సమాచారం. 'జెర్సీ' ఫేమ్ గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ఆమెను ఫైనలైజ్ చేశారని టాక్. అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, సాయి పల్లవి వంటి అద్భుతమైన నటి ఈ పాత్రకు సరిగ్గా సరిపోతుందని ఇండస్ట్రీ వర్గాలు భావిస్తున్నాయి. 'అమరన్' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న సాయి పల్లవికి ఇదొక గొప్ప మైలురాయి కానుంది. ఇక ఎం.ఎస్. సుబ్బులక్ష్మి పాత్రే కాకుండా, మరో క్రేజీ ఆఫర్ కూడా ఆమె తలుపు తట్టినట్లు తెలుస్తోంది. బాలీవుడ్ లెజెండరీ బ్యూటీ మధుబాల బయోపిక్‌ను అగ్ర దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ ప్లాన్ చేస్తున్నారు. ఈ పాత్ర కోసం కియారా అద్వానీ వంటి స్టార్ల పేర్లు వినిపించినా, భన్సాలీ మాత్రం సాయి పల్లవి వైపే మొగ్గు చూపుతున్నట్లు బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. ఇక సాయి పల్లవికి ఉన్న నేచురల్ లుక్, అద్భుతమైన నటన మరియు దేశవ్యాప్తంగా ఉన్న పాపులారిటీ ఈ పాత్రకు ప్లస్ అవుతాయని మేకర్స్ భావిస్తున్నారు. ఇక భన్సాలీ సినిమాల్లో నటించడం అంటేనే ఒక పెద్ద గౌరవం, అలాంటిది మధుబాల లాంటి ఐకానిక్ పాత్రలో సాయి పల్లవి కనిపిస్తే అంతకంటే కావాల్సింది ఏముంది ఇంకా అంటున్నారు ఫాన్స్. ఏ హీరో పక్కన నటించాం అనేదాని కంటే, తన పాత్రకు ఎంత ప్రాధాన్యత ఉంది అనేదే సాయి పల్లవికి ముఖ్యం. అందుకే కేవలం రెమ్యూనరేషన్ కోసం కాకుండా, సబ్జెక్ట్ నచ్చితేనే ఆమె సంతకం చేస్తుంది. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ప్రాజెక్టులు చూస్తుంటే, త్వరలోనే బాలీవుడ్ టాప్ హీరోయిన్ల జాబితాలో ఆమె చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఇక రామాయణంలో సీతగా, బయోపిక్స్‌లో లెజెండరీ మహిళలుగా ఆమె చేస్తున్న ఈ ప్రయాణం అద్భుతం. సాయి పల్లవి ఎంచుకుంటున్న ఈ విభిన్నమైన పాత్రలు ఆమెను ఇతర హీరోయిన్ల కంటే ఎంతో ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి.

# ఆర్జీవీని ఎవరైనా పట్టించుకుంటారా? 'సర్కార్ 4' తీస్తారట!



ఒకప్పుడు భారతీయ సినిమా గమనాన్ని మార్చిన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ.. ఇప్పుడు తన ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి తెచ్చుకున్నారనే విశ్లేషణలు బలంగా ఉన్నాయి. శివ, సత్య, క్షణక్షణం, సర్కార్ వంటి క్లాసిక్స్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్జీవీ గత కొంతకాలంగా నాణ్యత లేని కంటెంట్‌తో.. వివాదాస్పద చిత్రాలతో తన స్థాయిని తానే తగ్గించుకున్నారనే విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా ఆయన నుంచి సర్కార్ 4 ప్రకటన రావడంతో అసలు ఈసారి ఈ సినిమాను ఎవరైనా సీరియస్‌గా తీసుకుంటారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్జీవీ కెరీర్‌ను గమనిస్తే...26/11 ఎటాక్స్ సినిమా కోసం తప్ప, ఆ తర్వాత వచ్చిన మెజారిటీ చిత్రాల్లో ఆయన మునుపటి శ్రద్ధ కనబరచలేదని స్పష్టమవుతోంది. క్వాలిటీ విషయంలో రాజీ పడుతూ.. కేవలం సంచలనం కోసమే సినిమాలు తీస్తున్నారనే అపవాదు ఆయనపై ఉంది. ఈ నేపథ్యంలో బిగ్ బి అమితాబ్ బచ్చన్ వంటి దిగ్గజంతో తీసిన సర్కార్ సిరీస్‌లో నాలుగో భాగాన్ని ప్రకటిస్తూ షూటింగ్ షెడ్యూల్‌ను కూడా సోషల్ మీడియాలో షేర్ చేసారు. అయితే ఆర్జీవీలోని పాత దర్శకుడు మళ్ళీ మేల్కొంటాడా? లేదా ఇది కూడా మరో నాసిరకం ప్రయత్నమేనా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరోవైపు ఆర్జీవీకి పరిశ్రమలో అందుతున్న గౌరవం కూడా తగ్గుతోందనే చర్చ నడుస్తోంది. ఇటీవల కోకాపేటలో ప్రారంభమైన అల్లు సినిమాస్ మల్టీప్లెక్స్‌లో దేశంలోని ప్రముఖ దర్శకుల ఫోటోలను ప్రదర్శించారు. అందులో ఆర్జీవీ సమకాలీనుడు.. అత్యంత సన్నిహితుడైన మణిరత్నం ఫోటో ఉంది కానీ ఒకప్పుడు టాలీవుడ్ ఖ్యాతిని పెంచిన వర్మ ఫోటో లేకపోవడం చర్చనీయాంశమైంది. అల్లు అర్జున్ వంటి స్టార్ హీరోల మల్టీప్లెక్స్‌లో ఆర్జీవీ ఫోటో లేకపోవడాన్ని నెటిజన్లు షేమ్ అంటూ విమర్శిస్తున్నారు. ఆర్జీవీ తన స్వయంకృతాపరాధాల వల్లే ఈ స్థాయికి దిగజారిపోయారనే విశ్లేషణలు పెరిగాయి. గొప్ప కథలు చెప్పే నైపుణ్యం ఉండి కూడా చీప్ పబ్లిసిటీకి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఆయన బ్రాండ్ వ్యాల్యూ పడిపోయింది. ఇప్పుడు సర్కార్ 4లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రకటించినా జనాల్లో నమ్మకం కలగడం లేదు. అమితాబ్ బచ్చన్‌లాంటి స్టార్ మళ్ళీ ఆర్జీవీకి అవకాశం ఇస్తారా? ఒకవేళ ఇచ్చినా వర్మ ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటారా? అన్నది వేచి చూడాలి. సినిమా అంటే కేవలం కెమెరా యాంగిల్స్ మార్చడం మాత్రమే కాదు అందులో ఆత్మ ఉండాలని వర్మ గతంలో నిరూపించారు. కానీ ఇప్పుడు ఆయన తీస్తున్న చిత్రాల్లో ఆ -జీవం- కనిపించడం లేదు. సర్కార్ 4 ద్వారా తన దర్శకత్వ పవర్ ఏంటో మళ్ళీ చూపిస్తానని ఆర్జీవీ అనుకుంటుండవచ్చు. కానీ కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా.. తెరపై ఆ మ్యాజిక్ పునరావృతం అయితేనే ప్రేక్షకులు ఆయన్ని మళ్ళీ పట్టించుకుంటారు. ఏది ఏమైనా రామ్ గోపాల్ వర్మ తన కెరీర్‌లో అత్యంత క్లిష్ట దశలో ఉన్నారు. ఒకవైపు మిత్రుల నుంచి పరిశ్రమ పెద్దల నుంచి గౌరవం తగ్గడం.. మరోవైపు తనపై తనకు ఉన్న అతివిశ్వాసం ఆయన కెరీర్‌ను ప్రమాదంలో పడేశాయి. సర్కార్ 4ని ఘనంగా ప్రకటించారు సరే..! ఆయనకు కంబ్యాక్ సినిమా అవుతుందా? లేక ఆయన పతనానికి మరో మెట్టు అవుతుందా? అన్నది కాలమే నిర్ణయించాలి. ఆ మల్టీప్లెక్స్ గోడల మీద ఫోటో లేకపోయినా పర్వాలేదు కానీ.. ప్రేక్షకుల మనసులో మళ్ళీ స్థానం సంపాదించాలంటే వర్మ తన పంథాను మార్చుకోవాల్సిందే!

# 'రాకాసా' నుంచి 'పదే పదే' మెలోడీ.. అందరినీ ఫిదా చేస్తుందిగా!



టాలీవుడ్ యంగ్ క్యాస్టింగ్ సంగీత్ శోభన్, నయన్ సారిక లీడ్ రోల్స్‌లో నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్టైనర్ మూవీ రాకాసా మూవీ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. మానసా శర్మ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను మెగా డాటర్ నిహారిక కొణిదెల తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ ఆ సినిమాను సమర్పిస్తుండడం విశేషం. మరికొద్ది రోజుల్లో మూవీ రిలీజ్ కానుండగా.. మేకర్స్ ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్‌కు సూపర్ రెస్పాన్స్ రాగా.. సినిమాపై ఆడియన్స్‌లో మంచి అంచనాలు క్రియేట్ అయ్యాయని చెప్పాలి. ఇప్పటికే మ్యూజిక్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్‌ను విడుదల చేసిన మేకర్స్.. తాజాగా రెండో సింగిల్ పదే పదే అనే మెలోడీ పాటను తీసుకొచ్చారు. పదే పదే ప్రాణం నిన్నే కోరగా.. అంటూ సాగుతున్న ఆ పాటలో ప్రేమలో ఉండే స్మూత్ ఫీలింగ్స్ ను క్లియర్ గా చూపించారని చెప్పాలి. ప్రేమ మొదలయ్యే సమయంలో మనసులో కలిగే భావాలను పాటలో అందంగా ఆవిష్కరించారు. సాంగ్ కు కిట్టూ విస్సాప్రగడ సాహిత్యం అందించగా.. ఆయన ప్రేమలోని చిన్న చిన్న ఎమోషన్స్ ఈజీగా వ్యక్తం చేసేలా పదాలు రాశారు. సంగీత దర్శకుడు అనుదీప్ దేవ్ సాంగ్‌కు సాఫ్ట్ మెలోడీ ట్యూన్ అందించారు. ముఖ్యంగా వీణ స్వరాలు ఆధారంగా తీసుకుని కంపోజ్ చేయగా.. అది పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోడ్రన్ మ్యూజిక్ కు సంప్రదాయ వాద్యాన్ని యాడ్ చేసి కంపోజ్ చేయడం వినడానికి ఎంతో ఆహ్లాదకరంగా మారింది. సాంగ్ ను సింగర్ సింధుజా శ్రీనివాసన్ ఆలపించగా.. ఆమె వాయిస్ పాటలోని ఎమోషన్స్ ను అందంగా వ్యక్తం చేస్తూ ఆకట్టుకుంటోంది. ఏదేమైనా సాఫ్ట్ మెలోడీగా రూపొందిన ఆ పాట సినిమా కథలోని ప్రేమ భావాలను ప్రేక్షకులకు పరిచయం చేస్తుందని చిత్ర బృందం చెబుతోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న పదే పదే సాంగ్.. ఇప్పుడు మంచి వ్యూస్ సంపాదించుకుంటోంది. సినిమా టైటిల్ గ్లింప్స్‌కు దాదాపు 19 లక్షల వ్యూస్ రాగా, టీజర్ 28 లక్షలకు పైగా వ్యూస్ సాధించింది. మొదటి సింగిల్ రపప్పా 11 లక్షలకు పైగా వ్యూస్ సాధించింది. ఇక సినిమా విషయానికొస్తే.. సంగీత్ శోభన్, నయన్ సారికతోపాటు వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. ఏప్రిల్ 3వ తేదీన రాకాసా మూవీ థియేటర్లలోకి వచ్చేందుకు సిద్ధమవుతుండగా.. అమెరికా, యునైటెడ్ కింగ్ డమ్, యూరప్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో 350కి పైగా థియేటర్లలో సినిమాను గ్రాండ్ గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. మరి వరల్డ్ వైడ్ గా రిలీజ్ కానున్న రాకాసా మూవీ ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.

# అక్షరాంధ్ర పరీక్షకు 99 శాతం హాజరయ్యేలా చూడాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఈ నెల 15న నిర్వహించే అక్షరాంధ్ర ఫైనల్ పరీక్షకు 99 శాతం హాజరయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. అలాగే హాజరైన వారంతా పాస్ కావాలని అన్నారు. శుక్రవారం కలెక్టర్ సంబంధిత అధికారులతో టి.సి ద్వారా పరీక్ష ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 1 లక్ష 10 వేల మందిని అక్షరాంధ్ర క్రింద గుర్తించామని, వీరందరూ అక్షరాస్యులుగా మారాలని తెలిపారు. డి.ఆర్.డి.ఏ, మెప్మా, డ్వామా, డి.ఈ.ఓ, ఐ.సి.డి.ఎస్ శాఖల అధికారులు వర్క్ పరిధిలోనున్న సిబ్బందితో పరీక్ష విజవంతం అయ్యేలా చూడాలన్నారు. పరీక్షా పత్రాల మూల్యాంకనం అనంతరం వారి మార్కులను యాప్ ద్వారా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. సచివాలయంలో పని చేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు ఆదివారం పరీక్ష పూర్తి కాగానే సోమ, మంగళవారాల్లో వారికి వచ్చిన మార్కులను అప్లోడ్ చేయాలన్నారు. ఉపాధ్యాయులతో పాటు అవసరమైన చోట అంగన్వాడీ కార్యకర్తలను కూడా పరీక్ష నిర్వహణ బాధ్యత చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

**10వ తరగతిలో శత శాతం పాస్ కావాలి:**

ఈ ఏడాది 10 వ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులంతా పాస్ కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ల సదస్సు లో మన జిల్లా తరపున ముఖ్యమంత్రే శత శాతం ఫలితాలు సాధిస్తామని ప్రకటించారని, వారి నమ్మకాన్ని మనం నిజం చేయాలని, ప్రత్యేక అధికారులు విద్యార్థులను ఆ దిశగా సన్నద్ధం చేయాలని తెలిపారు.

# కవిరత్న మొల్లమాంబకు ఘన నివాళి

## - జాయింట్ కలెక్టర్ ఎస్.సేదు మాధవన్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** కవిరత్న మొల్ల అసమాన ప్రజ్ఞావంతురాలని, ఆమె రచించిన రామాయణం నిత్య నూతనమని పలువురు వక్తలు కొనియాడారు. కవియిత్రి మొల్ల మాంబ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు పాల్గొని మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, మొల్ల మాంబ తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను, ఆమె జీవిత చరిత్రను వివరించారు. చాలావరకు అచ్చతెలుగు పదాలతో గద్యరూపంలో సామాన్య ప్రజలకు అర్థం అయ్యేటట్టు ఆమె రామాయణాన్ని రచించారని చెప్పారు.

ఆమె గొప్పదనాన్ని గుర్తించిన ఆనాటి రాజులు మొల్ల మాంబకు కవిరత్న బిరుదును ఇచ్చి సత్కరించారని, ఆమె పాండిత్యం, అసమాన ప్రజ్ఞ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి సంక్షేమాధికారిణి జ్యోతిశ్రీ, సాంఘిక సంక్షేమశాఖ డిడి అన్నపూర్ణ, సహాయ బిసి సంక్షేమాధికారులు, వసతి గృహ సంక్షేమాధికారులు, కుమ్మరి, శాలివాహన సంఘ నాయకులు ఆర్.శ్రీనివాసరావు, కె.రమణ, బి.అప్పలస్వామి, అంబటి శ్రీనివాసరావు, ఎన్.రామారావు, ఎస్.వెంకట రమణమూర్తి, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉంగరాలు జుట్టు ఉన్న అందగత్తివే అనే జానపద సాంగ్‌ను లాంచ్ చేసిన సిరమ్మ







**విజయనగరం, (రాజధాని వార్తలు):** విజయనగరంలోని ధర్మపురి నందు సిరిసహస్ర నిలయంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ శుక్రవారం నాడు జొన్నాడ క్రియేషన్స్ వారి ఫ్యాన్ ఇండియా ఆల్బమ్ (4 భాషల్లో) ఉంగరాలు జట్టు ఉన్న అందగత్తివే జానపద సాంగ్‌ను లాంచ్ చేసారు.

ఈ కార్యక్రమంలో కె.వి.సూర్య నారాయణరాజు (పులిరాజు), వర్రి నరసింహమూర్తి, రేగాన శ్రీని వాసరావు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షులు తోట వాసు, ఈ యూనిట్ సాంగ్‌లో నటించిన హీరో జొన్నాడ రమేష్, కొరియో గ్రఫీ చరణ్ మాస్టర్, సింగర్ & రైటర్ అనిల్ కుమార్, యూట్యూబ్ చానెల్ లక్ష్మణ్ (రేలారే రేలా) తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు జీవిత విశేషాలపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఈ నెల 16వ తేదీన తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకలు మోతీమహల్‌లో ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో మహారాజా అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం సాంబశివరావు ఆదేశాల మేరకు కళాశాలలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలుగు విభాగపు అధిపతి డాక్టర్ ఎన్ సూర్యకాంతి ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో విజేతలకు 16వ తేదీన బహుమతి ప్రదానం ఉంటుందని తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ తెలిపారు. తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ పి శార్వాణి ,జి. విజయభాస్కరరావు, సిహెచ్ చేతి నాయుడు పోటీలను పర్యవేక్షించారు.




# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది
## - జిల్లాలో రూ. 71కోట్లు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ నిధులు జమ : జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి





**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ ధ్యేయమని, రైతులు సుభిక్షంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగానే 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద మూడవ విడత నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సాయాన్ని కేవలం దైనందిన అవసరాలకే కాకుండా, వ్యవసాయ భూముల అభివృద్ధికి, పెట్టుబడికి వినియోగించుకోవాలని కోరారు.

పార్వతీపురం నియోజకవర్గ స్థాయి అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బలిజిపేట మండలం వెంగాపురంలో శుక్ర వారం జరిగింది. ఈ కార్యక్రమానికి జేసీ ముఖ్య అతిథిగా పాల్గొని నిధులను రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని సుమారు 1,22,000 మంది రైతులకు దాదాపు 71 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు విడతల్లో కలిపి జిల్లా రైతులకు మొత్తం 210 కోట్ల రూపాయల నగదును ప్రభుత్వం అందజేసిన సంగతిని జేసీ గుర్తుచేశారు. సాగులో ఖర్చును తగ్గించి, దిగుబడి పెంచేందుకు డ్రోన్ల ద్వారా నానో యూరియా పిచికారీ వంటి ఆధునిక పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సాంకేతికత వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారని గుర్తుచేశారు. 40-50 మంది రైతులు బృందాలుగా ఏర్పడి ఉమ్మడిగా పనులు చేసుకుంటే, ప్రభుత్వ రాయితీలను పొందడంతో పాటు దీర్ఘకాలికంగా ఆదాయం పెరుగుతుందని సూచించారు. అనంతరం పార్వతీపురం నియోజకవర్గ పరిధిలోని 25,807 మంది రైతులకు రూ. 14.99 కోట్ల నమూన చెక్కును రైతులకు జేసీ అందజేశారు. నియోజక వర్గ స్థాయిలో జరిగే ఈ కార్యక్రమం ద్వారా పాలకొండలో 33,107 మంది రైతుల ఖాతాల్లో రూ.19.24 కోట్లు, కురుపాం నియోజకవర్గంలోని 39,084 మంది రైతులకు రూ. 22.71 కోట్లు, సాలూరు నియోజకవర్గంలోని 24,262 మంది రైతుల ఖాతాల్లో రూ. 14.10 కోట్లు వెరసి జిల్లావ్యాప్తంగా 1,22,260 మంది రైతుల ఖాతాల్లో రూ.71.03 కోట్ల నిధులను జమ చేస్తున్నట్లు జేసీ వివరించారు. అనంతరం ఎల్పీజీ సిలిండర్ల సరఫరాపై మాట్లాడుతూ.. జిల్లాలో ఎల్పీజీ సిలిండర్ల కొరత లేదని, ఎవరూ వదంతులను నమ్మవద్దని జేసీ స్పష్టం చేశారు. విశాఖపట్నం నుండి నిత్యం సరఫరా జరుగుతోందని, అవసరమున్నప్పుడు మాత్రమే బుక్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు జి.మురళి, వేణునాయుడు మాజీ ఎంపీపీ బి.రవి, మజ్జి అప్పారావు అరకు పార్లమెంటరీ అధ్యక్షులు, వ్యవసాయ శాఖ జెడి సత్యవతి, సర్పంచ్ జి.అమ్మడమ్మ, ఇతర ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, పెద్దసంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు, భీమా పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

## - పోస్ట్ ఆఫీస్ పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా సిబ్బంది అహర్నిశలు కృషి చేయాలి - డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ సంతోష్ నేత కైరంకొండ









**గజపతినగరం/ (విజయనగరం), (రాజధాని వార్తలు):** పోస్ట్ ఆఫీస్ పొదుపు, భీమాకు సంబంధించిన పోస్టల్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్ళాలని ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ (డి పి ఎస్) సంతోష్ నేత కైరంకొండ తపాలా శాఖ ఉద్యోగులకు సూచనలు చేశారు. విజ యనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నాడు సూపరింటెండెంట్ శ్రీనివాస్ అధ్యక్షతన ఈ ఆర్థిక సం వత్సరంలో డివిజన్ పరిధిలో చేసిన పొదుపు పథకాలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీసు పథకాలు ప్రతి ఇంటికి చేరే విధంగా సిబ్బంది అహర్నిశలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పొదుపు, భీమా విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఆయన బహుమతులు అందజేశారు. గజపతినగరం సబ్ డివిజన్ నుంచి ఇన్స్పెక్టర్ ఉపేంద్ర, నరవ, లోగిస, ఇప్పలవలస, కుంటినివలస, భూదేవిపేట, తుమ్మికాపల్లి, గరుగుబిల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌లు అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సూపరింటెండెంట్ జి.వి.రమణారావు, సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హక్కులను ప్రశ్నించినప్పుడే వినియోగదారుడికి న్యాయం : జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ రెడ్డి





**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** వినియోగదారులు తమకు జరుగుతున్న అన్యాయంపై గళమెత్తినప్పుడే ఆశించిన న్యాయం లభిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానిక కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు ప్రభుత్వం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కొనుగోలు చేసే ప్రతి వస్తువుపై నిర్దేశించిన బరువు, కాల పరిమితి మరియు ఎం.ఆర్.పి విలువలను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. వస్తువు ధరలో అన్ని రకాల పన్నులు కలిపే ఎం.ఆర్.పిని నిర్ణయిస్తారని, అంతకంటే ఎక్కువ వసూలు చేయడం చట్టవిరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. కొన్న ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవడం వినియోగదారుడి ప్రాథమిక బాధ్యత అని, అది భవిష్యత్తులో ఏదైనా అన్యాయం జరిగితే ఫిర్యాదు చేయడానికి ప్రధాన ఆయుధంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రస్తుతం సాంకేతికత అందుబాటులోకి వచ్చిందని, వినియోగదారులు తమ సమస్యలను ఆన్‌లైన్ ద్వారా లేదా ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా కూడా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి బి.అశోక్, డాక్టర్ జగన్మోహన్ రావు, లీగల్ అడ్వైజర్ టి. జోగా రావు వివిధ పాఠశాలల విద్యార్థులు మరియు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# అన్నదాత సుఖీభవ మూడో విడత పంపిణీ

## - రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ఉద్యాన పంటల వైపు మళ్ళాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి







**బొబ్బిలి/విజయనగరం, (రాజధాని వార్తలు):** రైతుల ఆదాయం పెంచడం కోసం ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో గురు వారం నిర్వహించిన అన్నదాత సుఖీభవ మూడో విడత నిధుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ క్రింద జిల్లాలో 2,27,700 మంది రైతు కుటుంబాలకు రూ. 127.63 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రైతుల అభివృద్ధి, వ్యవసాయంలో కొత్త ఆవిష్కరణల అమలు పై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. జిల్లాలో ఇప్పటికీ చాలా మంది రైతులు సంప్రదాయ పద్ధతిలో వరి సాగు పైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. అయితే రైతులు కూరగాయలు, పండ్ల తోటలు వంటి ఉద్యాన పంటల వైపు మళ్లితే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరంలో జిల్లాలో ఉద్యాన సాగును మరింత విస్తరించేందుకు లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో సుమారు 6000 ఎకరాలను ఉద్యాన పంటల సాగులోకి మార్చేందుకు ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రైతులకు అవసరమైన బోర్‌వెల్లు, విద్యుత్ కనెక్షన్లు, రుణ సదుపాయాలు వంటి మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ద్వారా అందిస్తామని తెలిపారు. రైతులు సహజ పద్ధతిలో పండించిన పంటలకు పట్టణ ప్రాంతాల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. రైతుల పంటలను వినియోగదారులతో అనుసంధానం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రిలయన్స్ ఫ్రెష్ వంటి సంస్థలతో పాటు ఇతర మార్కెట్ వ్యవస్థల ద్వారా రైతులకు మార్కెట్ లింకేజీలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రైతులకు ఎంతో సహాయకారిగా ఉంటుందన్నారు. రైతులు ఒకే ఉద్యాన పంటపై ఆధారపడకుండా నాలుగైదు రకాల పంటలు సాగు చేయడం ద్వారా ధరలు మారినా ఆదాయం స్థిరంగా పొందే అవకాశం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బేబీ నాయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20 వేలు అందించాలనే సంకల్పాన్ని ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. మూడో విడతగా బొబ్బిలి నియోజకవర్గంలో 35,054 మంది రైతు కుటుంబాలకు రూ.20.30 కోట్లు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నట్లు తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగ అభివృద్ధిపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ రైతులకు ప్రయోజనం చేకూరే కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. కొత్త సాంకేతికతలు, ఆధునిక పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలో విజయవంతమైన వ్యవసాయ సాంకేతికతలను అధ్యయనం చేసి వాటిని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులు త్వరలో అక్కడికి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బిలి నుండి అభ్యుదయ రైతులను ఎంపిక చేసి స్వంత ఖర్చులతో బారామతి పంపిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కొత్త పద్ధతులు అమలు చేయడం ద్వారా రైతుల దిగుబడులు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, ఇది రైతాంగానికి గేమ్‌చేంజర్‌గా మారుతుందని అన్నారు.

బొబ్బిలి నియోజకవర్గంలో కూడా రైతులు ఈ అవకా శాలను సద్వినియోగం చేసుకుని ఆధునిక వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ముందుగా కలెక్టర్, ఎమ్మెల్యే సోలార్ పవర్ ద్వారా పనిచేసే నీటి మోటార్లు, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలను, విత్తనాలు తిలకించారు. సభలో ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి లైవ్ కార్యక్రమం తిలకించారు. ఈ కార్యక్రమంలో బుడా చైర్మన్ టి.లక్ష్మునాయుడు, మునిసిపల్ ఛైర్పర్సన్ ఆర్ శరత్ బాబు, జిల్లా వ్యవసాయ అధికారి విటి రామారావు, జిల్లా ఉద్యాన అధికారి చిట్టిబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

## - విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే లక్ష్యం - ప్రధానోపాధ్యాయుల సమావేశంలో జేసీ వెల్లడి



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికి ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జె.సి. యశ్వంత్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. విద్యార్థులలో కనీస విద్యా సామర్థ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక దృష్టి సారించా లని ఆదేశించారు. స్థానిక డీవీఎం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుల స్థాయి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జె.సి. ముఖ్యఅతిథిగా పాల్గొని, విద్యావ్యవస్థలో తీసుకురావాల్సిన మార్పులు, పాఠశాలల అభివృద్ధిపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, 'నాడు-నేడు' పనుల పురోగతి, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు వంటి పలు అంశాలపై సమీక్షించారు. రాబోయే వార్షిక పరీక్షల దృష్ట్యా విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హెచ్.ఎం.లకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, మండల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు మరియు విద్యా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అక్రమ డీజిల్ రవాణా అడ్డుకున్న కరప పోలీసులు

## - యానాం నుంచి అక్రమంగా డీజిల్ రవాణా - 2000 లీటర్ల డీజిల్, వాహనం సీజ్




**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం పెనుగుదురు బ్రిడ్జ్ వద్ద అక్రమంగా తరలి స్తున్న సుమారు 2000 లీటర్ల డీజిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం యానాం నుంచి జి.మామిడాడ గ్రామానికి అక్రమ డీజిల్ రవాణా చేస్తున్నట్టు సమాచారం మేరకు కరప పోలీసులు శుక్రవారం ఉదయం 5 గంటల సమయంలో తీవ్ర తనిఖీలు చేపట్టారు. కాకినాడ వైపు నుంచి పెనుగుదురు బ్రిడ్జ్ వైపు వస్తున్న మహీంద్రా బోలెరో ట్రక్‌ను కరప ఎస్ఐ ఆదేశాల మేరకు ఏఎస్ఓ కాకినాడ, సీఎస్‌డీటీ కాకినాడ అర్బన్, వాణిజ్య పన్నులు, రవాణా, తూనికలు కొలతల శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది కలిసి ఆపి తనిఖీ చేశారు. ట్రక్‌లో దాచిన 2000 లీటర్ల డీజిల్‌ను సీజ్ చేశారు. డీజిల్ విలువ రూ. 1,95,500, ట్రక్ విలువ రూ.2,00,000 కలిపి మొత్తం రూ.3,95,500 విలువైన ఆస్తులు స్వాధీనం. ఈ ఘటనపై కరప ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# రంజాన్ తోఫా పంపిణీ చేసిన సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నయుమతుల్లా

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని 28వ డివిజన్, శాంతి నగర్ సింహపురి సోషల్ సర్వీస్ కార్యాలయం నందు రంజాన్ సందర్భంగా పేద ముస్లిం కుటుంబానికి 25 కేజీల బియ్యం కట్ట మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ మాట్లాడుతూ...ఈ రంజాన్ మాసంలో సింహపురి సోషల్ సర్వీస్ ద్వారా 5 నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం జరిగింది. రంజాన్ మాసం సహనం, సేవాభావం మరియు సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. పేద ముస్లిం కుటుంబాలు పండుగను సంతోషంగా జరుపుకోవాలని లక్ష్యంతో ఈ రంజాన్ తోఫాలను అందజేస్తున్నామని తెలిపారు.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు : డాక్టర్ అర్జున్ రెడ్డి









**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రంజాన్ మాసం క్రమశిక్షణ, సహనం మరియు సేవా భావానికి నిదర్శనమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తనయులు డాక్టర్ అర్జున్ రెడ్డి పేర్కొన్నారు. కోవూరు నియోజకవర్గంలోని బుచ్చిరెడ్డిపాలెం మరియు కోవూరు పట్టణాలలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ అర్జున్ రెడ్డికి స్థానిక మైనారిటీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్షను విరమించారు. అనంతరం మసీదులో సేవ చేసే మౌజన్ మరియు విపిఆర్ ఫౌండేషన్ తరపున రంజాన్ తోఫా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ.. పవిత్ర రంజాన్ మాసంలో అందరం కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఉపవాసాల ద్వారా ఆకలి విలువను తెలుసుకుంటూ తోటి వారికి సహాయం చేయాలనే గొప్ప సందేశాన్ని ఈ పండుగ మనకు అందిస్తుందని చెప్పారు. కులమతాలకు అతీతంగా అందరూ ఒకే చోట చేరడం మతసామరస్యం మరియు సోదరభావానికి నిదర్శనమని ఆయన కొనియాడారు. మైనారిటీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ముస్లిం మైనారిటీల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం భారీగా 5 వేల 434 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. మసీదుల్లో సేవలు అందిస్తున్న ఇమామ్‌లకు నెలకు 10 వేల రూపాయలు, మౌజన్ లకు 5 వేల రూపాయల చొప్పున గౌరవ వేతనాలను అందిస్తు న్నట్లు డాక్టర్ అర్జున్ రెడ్డి పేర్కొన్నారు. ముస్లిం యువత సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 173 కోట్ల 57 లక్షల రూపాయలు కేటాయించారని దీని ద్వారా అనేక కుటుంబాలకు మేలు జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాలలో ముస్లిం మత పెద్దలు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాణిజ్య భవనాల పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టిసారించండి : రీజనల్ డైరెక్టర్ హరికృష్ణ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని కమర్షియల్ భవనాలు, షాపులకు సంబంధించిన పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి 100% వసూళ్లు సాధించేలా రెవెన్యూ విభాగం అందరూ కృషి చేయాలని పట్టణ పురపాలక శాఖ రీజనల్ డైరెక్టర్ హరికృష్ణ సూచించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం కాన్ఫరెన్స్ హాల్లో కమిషనర్ వై.ఓ నందన్ తో కలిసి రెవెన్యూ విభాగంతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది పన్నులు, చెల్లించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 కు సంబంధించి బకాయిలు ఉన్న వారిని నేరుగా సంప్రదించి వసూలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొండి బకాయిలుగా ఉన్న వారిని గుర్తించి ప్రత్యేకమైన చర్యలు తీసుకొని పన్నులు వసూలు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఖాళీ స్థలం పన్ను, ఆస్తి పన్ను, తాగునీటి కుళాయి పన్నుల వసూళ్ళలో నిర్దేశించిన లక్ష్యాలను 100% సాధించేలా రెవెన్యూ విభాగం సిబ్బంది అందరూ కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, యస్.ఈ. రహంతు జానీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్. చైతన్య,రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ బి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిన్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699

# హోం మంత్రి ఇలాకాలోనూ భద్రత బలహీనమే

## - పాయకరావుపేటలో మైనర్‌పై దారుణం - నెల రోజులు నిర్బంధించి అత్యాచారం - హోం శాఖ పర్యవేక్షణ ఎక్కడ? - నిందితుడిని రహస్యంగా రిమాండ్‌కు పంపడం వెనక ఉన్న ఉద్దేశ్యం ఏమిటి?



**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ప్రాతినిధ్యం వహిస్తున్న పాయకరావుపేట నియోజకవర్గంలోనే మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి రాష్ట్రంలో మహిళల భద్రత ఏ స్థాయిలో ఉందో చూపిస్తున్నదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగ ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తీవ్రంగా స్పందించారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ "మహిళా హోం మంత్రిగా అనిత ప్రచార హంగులకు మాత్రమే పరిమితమైపోయారు. రాష్ట్ర శాంతిభద్రతల పర్యవేక్షణపై ఆమెకు కనీస అవగాహన ఉందా?" అని ప్రశ్నించారు. తన సొంత నియోజక వర్గంలోనే ఒక మైనర్ బాలికను నెల రోజుల పాటు నిర్బంధించి, అత్యాచారం చేసి, వీడియోలు తీసిన దారుణం తనను కలిచివేసిందని పేర్కొన్నారు.

**పోలీసుల వ్యవహారంపై తీవ్ర అభ్యంతరం**

ఈ కేసులో పోలీసులు తీసుకున్న వైఖరి ఆశ్చర్యానికి గురి చేస్తోందని నాగమణి విమర్శించారు. "నిందితుడిని రహస్యంగా అరెస్టు చేసి, మీడియాకు ఎలాంటి వివరాలు ఇవ్వకుండా రిమాండ్‌కు పంపడమేంటి? దేన్నో దాచిపెట్టే ప్రయత్నం జరుగుతోందా?" అని ఆమె ప్రశ్నించారు.

**కూటమి పాలనలో లైంగిక దాడులు పెరిగిపోయాయి**

రాష్ట్రంలో తరచూ ఆడబిడ్డలపై లైంగిక దాడులు జరుగుతున్నాయని, కానీ ప్రభుత్వం, పోలీసులు స్పందించే తీరు అత్యంత నిర్లక్ష్యంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుని నియోజక వర్గంలో జరిగిన మరో అత్యాచార కేసులో నిందిత వృద్ధుడు మరుసటి రోజే చెరువులో మృతదేహంగా తేలిన ఘటనను, అలాగే మదనపల్లిలో జరిగిన మరో కేసును ఆమె గుర్తు చేశారు.

**వసతి గృహాల్లో నాసిరకం ఆహారం - మంత్రి లోకేష్‌పై విమర్శలు**

ప్రభుత్వ బాలికల వసతి గృహాల్లో పాడైపోయిన ఆహారాన్ని ఇచ్చే పరిస్థితి తారా స్థాయికి దిగజారిందని అన్నారు. "విద్యార్థినులు చెడిపోయిన ఆహారం పడేస్తున్న వీడియోలు బయటపడినా వెంటనే చర్యలు తీసుకోకుండా కమిటీల పేరుతో కాలయాపన చేయడం సిగ్గుచేటు" అని మంత్రి నారా లోకేష్‌ను ఆమె ఎద్దేవా చేశారు.

# సేవా పథంలో 47వ డివిజన్ కార్పొరేటర్

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని తన ఉదారతను చాటుకున్నారు. రాష్ట్ర మంత్రి నారాయణ ఆదేశాల మేరకు నిత్యం డివిజన్ పరిధిలో పర్యటిస్తున్న ఆయన, ముస్లిం సోదరుల పట్ల ప్రత్యేక అభిమానంతో డివిజన్‌లోని పలు మసీదులకు పండ్లను పంపిణీ చేశారు. ఇందులో భాగంగా కొరడా వీధిలోని మసీదు రెహమానియా, గిడ్డంగి వీధిలోని మసీదు ఖాన్ షా, కామాటి వీధిలోని మసీదు ఆయిషా, అగ్నిపేటలోని మసీదు అబ్దుల్ సమద్ మరియు జెండా వీధిలోని అలా మసీదులను సందర్శించి, అక్కడ ఉన్న వారికి పండ్లను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమం ద్వారా రంజాన్ వేళ ముస్లిం సోదరులకు అండగా నిలుస్తూ, మంత్రి నారాయణ మార్గదర్శకత్వంలో డివిజన్ అభివృద్ధి మరియు సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని ఆయన నిరూపించారు.

# రైతుల సంక్షేమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట



**కాజులూరు, (రాజధాని వార్తలు):** రైతులు సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ తెలిపారు. శుక్రవారం మండలంలోని శీల రైతు సేవ కేంద్రంనందు 2026 పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవకు సంబంధించి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి కీలకమైన నిర్ణయం తీసుకుంటూ పలు ఆర్థిక సహాయాలను రైతుల ఖాతాల్లో జమ చేశారు. పీఎం కిసాన్ పథకం 22వ విడతగా రూ.2000 మరియు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం 3వ విడతగా రూ.4000 మొత్తంగా ఒక్కో రైతుకు రూ.6000 వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ రైతుల ఆర్థిక స్థితి మెరుగుపడటానికి ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. కాజులూరు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో సాయంత్రం 4 గంటల నుండి ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగిందన్నారు. కాజులూరు మండలంలోని శీల రైతు సేవ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ హాజరై రైతులతో మాట్లాడి వారికి జమ అయిన నిధుల వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కాజులూరు మండలానికి గణనీయమైన ఆర్థిక సహాయం అందిందనీ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 8,864 మంది రైతులకు రూ.4000 చొప్పున మొత్తం రూ.3.55 కోట్లు జమ చేయబడిందనీ అదే విధంగా పీఎం కిసాన్ పథకం ద్వారా 7,730 మంది రైతులకు రూ.2000 చొప్పున మొత్తం రూ.1.55 కోట్లు జమ చేయబడిందన్నారు. ఈ రెండు పథకాల ద్వారా కలిపి కాజులూరు మండలంలోని రైతులకు మొత్తం రూ.5.10 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఈ ఆర్థిక సహాయం రైతులకు వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించడానికి మరియు పంటల పెట్టుబడులకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ పథకాల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రైతు సేవ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఎంపీడీవో జే రాంబాబు స్థానిక సర్పంచ్ కోమలి వెంకటరమణ మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు ప్రశాంత్ శ్రీనివాస్ వర్మ రైతులు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ రూ. 4,000: పీఎం కిసాన్ రూ.2,000 3వ విడత రైతులకు ఆర్థిక సహాయం

**కరప, (రాజధాని వార్తలు):** కాకినాడ రూరల్, మండల కేంద్రం కరప ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలోని చంద్రన్న సమావేశ మందిరంలో శుక్రవారం "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" 3వ విడత ప్రారంభోత్సవం కార్యక్రమం వ్యవసాయ అధికారి ఇమ్మిడిశెట్టి సత్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ), మాజీ ఎమ్మెల్యేలు పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, చిక్కాల రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌ను రైతులతో కలిసి చూశారు. ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతుకు 20,000 రూపాయలు పీఎం కిసాన్ నిధుల ద్వారా అందిస్తామని చెప్పినట్లు గుర్తు చేశారు. మొదటి విడత 7,000, రెండో విడత 7,000, మూడో విడత 6,000 రూపాయలతో మొత్తం 20,000 ఇప్పటికే ఇచ్చాం.

కూటమి ప్రభుత్వం రైతులకు నిజమైన రైతు ప్రభుత్వంగా నిరూపించుకుంది అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఎకరానికి సాగు నీరు అందిస్తామని, కాలువల ఆధునీకరణ పనులు చేపట్టామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బాబురావు, ఎంపీడీవో జే శ్రీనివాస్, కూటమి నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan